ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

GHANTA CIGARS

ఘంటా చుట్టలు

శ్రేష్ఠమైనవి.

ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ తీక్ష్ణతకి తోడ్పడును.

Depot
N.H.R. Nagar
4Lane, GUNTUR

రేవతి టుబాకో కంపెనీ,
గొలిగూడ, హైదరాబాద్ (A. P.)

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122869

లేడీ డాక్టరు కావలెను

లేడీ డాక్టరు యం.బి.బి.యస్. లేక యం.బి.బి.యస్. డి.జి.ఓ లేక డి.సి హెచ్ ప్రైవేటు హాస్పటల్‌లో పనిచేయుటకు కావలెను జీతం రు 500/- నుండి రు. 600/- వరకు అర్హతలనుబట్టి యివ్వబడును. డాక్టరు నాయుడు వెంకయ్య, నర్సరావుపేట వారిని పర్సనల్‌గా కలుసుకోవలసినది

ఫోను నెం 187

సంపుటి 13 :: సంచిక 221 | విజయవాడ, ఫిబ్రవరి 19, 1973 సోమవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

రాజ్యాంగ పద్ధతి ద్వారా ఆంధ్ర సంక్షోభ పరిష్కారానికి ప్రయత్నం

కాంగ్రెసు శాసనసభ్యుల సదస్సు జరపాలని కొన్ని వర్గాల సూచన

1000 సైకిళ్ళతో ప్రదర్శన

తిరుపతిలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఫిబ్రవరి 18— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ శ్రీ వి.రామకృష్ణయ్య నాయకత్వాన శ్రీ. ఆంధ్ర పతాకాలతో వెయ్యికి పైగా సైకిళ్ళపై ఎన్ని ఇక్కడ ప్రహ్లాదంగా జరిగింది. నార్లవ తరగతి ఉద్యోగులకు బియ్యం సప్లయి

పట్టణ మహిళా కార్యాచరణ సమితి ఆధ్వర్యాన నార్లవ తరగతి ఉద్యోగులకు సుమారు 870 కిలోల బియ్యం పంచిపెట్టారు.

"రాష్ట్ర విభజనపై ప్రధాని విస్పష్ట ప్రకటన చేయాలి"

మద్రాసు పత్రికా గోష్ఠిలో శ్రీ తెన్నేటి విజ్ఞప్తి

సమస్యపై అభిప్రాయ ప్రకటనకు ప్రస్తుత శాసనసభ తగినదికాదని ప్రత్యేకాంధ్రోద్యమ నాయకుని వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 18— ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులలో ఒకరైన శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ప్రధానికి ఒక విజ్ఞప్తి చేసి ఆంధ్రప్రదేశ్‌ను విభజించగలమని వెంటనే సందేహరహితంగా ప్రకటన చేయాలని కోరారు.

ఇందు నిమిత్తం పార్లమెంట్ బడ్జెట్టు సమావేశంలోనే బిల్లు ప్రతిపాదించగలమని కూడా ప్రకటించవలసిందిగా ఆయన ప్రధానిని కోరారు.

ఇట్టి చర్య తీసికుంటే రాష్ట్రప్రజల అభిమతాన్ని ప్రధాని గౌరవించినట్లు కాగలదని, ఇది ఆమె గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజేయగలదని శ్రీ తెన్నేటి పత్రికా విలేకరుల సమావేశంలో వివరించారు.

ప్రజాభిమతంపట్ల ప్రధానికి ఏ మాత్రం సందేహముంటే ప్రస్తుత శాసనసభను వెంటనే రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు జరపాలని, రాష్ట్ర విభజన సమస్యపైనే ఆ విధంగా ఎన్నికలు నిర్వహించాలని శ్రీ విశ్వనాథం సూచించారు.

రాజ్యాంగంలోని నార్లవ సూత్రం ప్రకారం రాష్ట్ర విభజన సమస్యపై తుది అభిప్రాయాన్ని (అభిప్రాయాన్ని) సేకరించవచ్చునని కూడా ఆయన తెలిపారు.

రాజ్యాంగంలోని నార్లవసూత్రం ప్రకారం రాష్ట్ర విభజన సమస్యపై అభిప్రాయాన్ని తెలుసుకొనడానికి ప్రస్తుత శాసనసభ సరియైనది కాదని ఆయనఅన్నారు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన సుమారు 54 మందిసభ్యులు (సమైక్యవాదులు) హైదరాబాద్‌లోనే కూర్చొని వుండి, తమ నియోజక వర్గాలలోని ప్రజల అభిమతానికి పూర్తిగా విరుద్ధమైన అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నారని ఆయన అన్నారు.

రాష్ట్ర విభజన ఇతర ప్రాంతాలలో ఇదే మాదిరి ఉద్యమాలకు దారితీయబోదా, రాయలసీమ వారు తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరడం జరగదా అని ప్రశ్నించగా అట్టి కోరికను ప్రకటించడం జరగలేదని, ప్రజలు పూర్తి సమైక్యంగా వున్నారని శ్రీ విశ్వనాథం బదులు చెప్పారు.

ఆంధ్రప్రజలు ఇండియానుంచి వేరౌటను కోరడం లేదని, వారు ఇండియన్ యూనియన్‌లో భాగంగా ప్రత్యేక రాష్ట్రాన్ని మాత్రమే కాంక్షిస్తున్నారని, వారి కోరిక రాజ్యాంగ సమ్మతమైనదని శ్రీ విశ్వనాథం వివరించారు.

అంధ్రలో ఏర్పాటు చేసిన సి. ఆర్. పి దళాలు కవ్వింపుదాడులైన ఏ క్షణంలో రాష్ట్రంలో హింసాకాండకు బాధ్యులవుతాయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి పాలన విధించిన తర్వాతనే రాష్ట్రంలో పోలీసుకాల్పులు హెచ్చుగా జరిగాయని ఆయన ఆరోపించారు.

పోలీసు కాల్పులలో మరణించినవారి సంఖ్య అధికారుల లెక్కల ప్రకారం 30 దాటకపోయినప్పటికి సుమారు 300 మందివరకు వుండవచ్చునని ఆయన చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో పి ఆర్.పి. వారు ఇటీవల పౌర అధికారుల ఆదేశాలను ఉల్లంఘించిన సంఘటనలు మూడువరకు కలవని, ఈ విషయాన్ని తాను రాష్ట్రపతి, ప్రధానుల దృష్టికి తీసికొని వెళ్ళినట్టు, ఇది ప్రమాదకరమైనవని, ఇట్టి ధోరణి కొనసాగితే సి. ఆర్. పి. దళాలు, మిలిటరిదళాలు హైదరాబాద్‌లో, అ తర్వాత ఢిల్లీలోకూడా పౌర అధికారుల ఆదేశాలను అతిక్రమించే ప్రమాదం దాపురించడానికి ఎంతోకాలం పట్టబోదని శ్రీ విశ్వనాథం హెచ్చరించారు.

ఆంధ్రప్రాంతంలోని 12 జిల్లాలలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా, అందరి ప్రయోజనం దృష్ట్యా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని శ్రీ తెన్నేటి చెప్పారు.

ఉద్యమం మరింత ఉధృతం చేయబడుతుందని, ప్రభుత్వాన్ని పూర్తిగా స్తంభింపజేయడానికి అన్నివిధాల ప్రయత్నాలు జరుగుతాయని, విజయం కనుచూపుమేరలో వుందని ఆయన అన్నారు.

తాను, సంయుక్త కార్యాచరణ కమిటీ సభ్యుడు మరి ఒకరు, ఇటీవల కారంచేడులో జరిగిన చర్చల వివరాలు కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి విన్న తెలియజేశామని శ్రీ తెన్నేటి చెప్పారు. ఆ సమావేశానికి శ్రీ సుబ్బారెడ్డి హాజరుకాలేదు.

కమిటీలోని కాంగ్రెసు సభ్యులకు, కాంగ్రెసేతర సభ్యులకు మధ్య ఒడిదొడుకులున్నమాట నిజమని ఆయన ఖండించారు.

పత్రికా గోష్ఠిలో శ్రీ జి. అప్పన్న, కార్యాచరణ కమిటీలోని ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ నాయకులు నేటి సాయంత్రం ఆంధ్రకు బయలుదేరి వెళతారు. శ్రీ సుబ్బారెడ్డి నేటి ఉదయం బయలుదేరి గుంటూరు వెళ్ళారు.

నేటి బంద్ సందర్భంలో గట్టి బందోబస్తు చర్యలు

పార్లమెంటు సమావేశంలో నేడే సమస్యపై ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 18— రేపు పార్లమెంటు సమావేశం ప్రారంభించడం దృష్ట్యా మొత్తం ఆంధ్రప్రాంతం పూర్తి బంద్‌కు సన్నాహాలు ఒకవైపున ఉధృతంగా జరుగుతున్నాయి. మరొక వైపున అందోళనను రాజ్యాంగ సంక్షోభం సృష్టించేందుకు మళ్ళించాలనే యోచన రాజకీయవర్గాలలో బలం పుంజుకుంటున్నది.

రేపు బంద్ దృష్ట్యా శాంతి, భద్రతల పరిరక్షణకు అధికారులు కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు గైకొంటున్నారు.

బంద్ రోజునే అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ పిలూమోడి, సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ హెన్నాండెజ్ ఆంధ్రలో పర్యటించనున్నారు.

ఇంతకుపూర్వం జనసంఘం అధ్యక్షులు శ్రీ బాజ్‌పాయ్ ఆంధ్రలో పర్యటించి వెళ్ళారు.

శ్రీ పిలూమోడి విజయవాడ, గుంటూరులలో పర్యటించి, 20 వ తేదీకి ఢిల్లీ వెళ్ళి లోకసభ చర్చలలో తమ అభిప్రాయాన్ని చెప్పగలరని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అవశ్యకతను వివరించగలరని తెలుస్తున్నది.

రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి కుమారుడు శంకరగిరి కూడా ఆంధ్రలో పర్యటించి వెళ్ళారు. తన అభిప్రాయాన్ని కూడా పార్లమెంటుకు నివేదించగలనని ఆయన అన్నారు.

రేపటి నుంచి ఆంధ్ర ఉద్యమం మరొక స్థాయికి చేరనున్నది. పార్లమెంటులో ఈ సమస్యపై పోరాటం కొనసాగగలదు. డి.ఎం.కె. ప్రతినిధిగా శ్రీ విశ్వనాథన్ ఆంధ్రలో పర్యటించినప్పుడు పార్లమెంటు కార్యకలాపాలను స్తంభింప చేయగలమని అన్నారు.

లోకసభలో ప్రతిపక్షాలు కమ్యూనిస్టు పార్టీని మినహాయించితే ఆంధ్ర ఉద్యమాన్ని సమర్థించే అవకాశంవుంది. దీనికి తోడు కనీసం 10 మంది ఆంధ్ర పార్లమెంటు సభ్యులు, తెలంగాణాకు చెందిన కనీసం ఏడుగురు ప్రతిపక్షంలో కూర్చుని ఆంధ్ర సమస్యను గురించి పోరాడతారు.

ఈ పరిస్థితిదృష్ట్యా ఉద్యమం మలుపు తిరిగిందని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

మరొకవైపున కాంగ్రెసు నాయకులు ఆధిపత్యవర్గంతో సంప్రతింపులు కొనసాగించవచ్చు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్ర ప్రజలు తమ కోర్కెను విస్పష్టంగా తెలియచేశారని, ఇక ప్రజాప్రతినిధులు ఆందోళనను చేపట్టి త్యాగాలు చేయవలసి వుంటుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

శ్రీ సంజీవరెడ్డి సూచన

ఆంధ్ర, తెలంగాణా శాసనసభ్యులు వేరువేరుగా సమావేశమయి రాష్ట్ర భవిష్యత్తును గురించి నిర్ణయించాలని జూలీ లోక్ సభ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల సూచించారు.

ఈ సూచనవల్ల ఇంతకుపూర్వం రాజకీయ వర్గాలవారు అంత సుముఖతను వ్యక్తపరచక పోయినప్పటికి ఇప్పుడు ఈ ప్రతిపాదనను గురించి రాజకీయవర్గాలలో ఆసక్తి దాయకమైన చర్చలు జరుగుతున్నాయి.

హైదరాబాద్‌లో వున్న కాంగ్రెసు సమైక్యతావాదులైన శాసనసభ్యులు ఈ ప్రతిపాదనను బలపరుస్తున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యుల సదస్సు జరిపి, ఆ సదస్సులో రాష్ట్ర భవిష్యత్తును గురించి ఒక నిర్ణయం గైకొనాలనే సూచన వుంది.

ఇట్టి సమావేశం జరిగితే హైదరాబాద్‌లో వున్న శాసనసభ్యులలో హెచ్చుమంది హాజరు కావచ్చునని అంటున్నారు. మెజారిటీ నిర్ణయానికి అందరు కట్టుబడి వుండాలని వారు కోరుతున్నట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్టీ శాసనసభ్యుల సమస్య తీర్మానం ప్రాతిపదికపై అధిష్ఠాన వర్గంతో రాష్ట్ర భవిష్యత్తును గురించి చర్చించితే, రాష్ట్రంలో ప్రజలకు కష్టనష్టాలు వుండవని, ఈ క్లిష్ట సమస్య రాజ్యాంగబద్ధతల ద్వారా పరిష్కారం కాగలదని అంటున్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు సంసిద్ధత

ఉద్యమం మహోదృతంగా తారాస్థాయికి

(మిగతా 3 వ పేజీలో)



అనకాపల్లి బియ్యం వర్తకుల సంఘం ఆధ్వర్యాన జరిగిన ఊరేగింపు దృశ్యాలు

నాటుబాంబు తయారీలో ప్రేలుడు సంఘటన

మంగళగిరిలో ఒకని మృతి; మరొక వ్యక్తి అరెస్టు: 100 బాంబులకు సరిపడేవస్తుసామగ్రి స్వాధీనం

విజయవాడ, ఫిబ్రవరి 18— మంగళగిరికి చెందిన జనసంఘం కార్యకర్త అని చెప్పబడే శ్రీ జె. బాబూరావు, నాటుబాంబు ప్రేలుడువల్ల కలిగిన గాయాల ఫలితంగా మొన్న గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయారు.

శ్రీ బాబూరావు, మరి ముగ్గురు కలసి మంగళగిరిలోని మాధిరాజు వెంకటేశ్వరరావు ఇంటిలో గత 15 వ తేదీ ఉదయం నాటు బాంబులు తయారు చేస్తుండగా ఈ బాంబు ప్రేలినట్టు పోలీసులు తెలియచేశారు.

బాంబు ప్రేలడంవల్ల శ్రీ జె. బాబూరావు తీవ్రంగా గాయపడగా, చికిత్సకోసం మంగళగిరిలోని ట్యుటోరియల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.కె.వి. శర్మ గుంటూరు తీసుకెళ్ళినట్టు కూడా పోలీసులు తెలియచేశారు.

అయితే ఆ గాయాలవల్ల శ్రీ బాబూరావు మొన్న గుంటూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో చనిపోయారు.

జనసంఘ కార్యకర్త అని చెప్పబడే శ్రీ ఎస్. కె. వి. శర్మను పోలీసులు విన్న ప్రేలుడు వస్తువుల నిషేధపు చట్టం క్రింద, భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్‌ల క్రింద అరెస్టు చేశారు.

గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. థామస్ మంగళగిరిలో ఆ సంఘటన జరిగిన స్థలాన్ని మొన్న, విన్న సందర్శించారు. శ్రీ శర్మ చెప్పిన దానిని బట్టి అఖిల భారత జనసంఘ్ ఉపాధ్యక్షుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఇంటిముందర కరపుమరకలు వున్న లాంగీ చట్టు స్వాధీనం చేసుకొన్నట్టు శ్రీ థామస్ గతరాత్రి పి.టి.ఐ. విలేకరికి తెలియజేశారు.

శ్రీ శర్మ ఇంటిముంచి కనీసం 100 బాంబులు తయారు చేయడానికి సరిపోయే

(మిగతా 3 వ పేజీలో)

ఛైర్మన్ మావోతో కిసింజర్ చర్చలు

కిసింజర్, ఫ్లోరిడా, ఫిబ్రవరి 19— అమెరికా అధ్యక్షుని ప్రత్యేక సలహాదారు హెన్రీ కిసింజర్, చైర్మన్ మావో త్సే తుంగ్‌తో బీజింగ్‌లో దాదాపు రెండు గంటలసేపు చర్చలు జరిపారు. చర్చలు నిర్మాణాత్మకంగా జరిగినట్టు ఫ్లోరిడా వైట్‌హౌస్ నేడు ప్రకటించింది.

రాష్ట్ర విభజనకు మద్దతుగా ప్రదర్శనలు

ప్రవాసాంధ్రులకు శాసనసభ్యులు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 18— ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతుగా తమ తమ ప్రాంతాలలో ప్రదర్శనలు నిర్వహించాలని శాసనసభ్యులు, ప్రత్యేకాంధ్ర కేంద్ర కార్యాచరణ సంఘం సభ్యులు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ఆంధ్రప్రాంతం వెలుపల వున్న ఆంధ్రులకు విజ్ఞప్తిచేశారు.

ఆయన నేడొక ప్రకటనచేస్తూ, ఆంధ్ర ప్రదేశ్ విభజనలో జాప్యం జరిగితే "అరాచకం" పెరుగుతుందని, ప్రజాస్వామ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు.

ఆంధ్రప్రాంతంలో సైనిక దళాలను దించినందుకు ఆయన విచారం వెలిబుచ్చారు. పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలని కోరారు.

ఒరిస్సాలో శాంతి భద్రతల పరిస్థితి

భువనేశ్వర్, ఫిబ్రవరి 19— ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని గురించి ఇరిదోస్‌లో ప్రజలకి వివరించారు.

మొత్తం 75 మంది అరెస్టు అయినట్టు శ్రీమతి సత్పతి చెప్పారు.

విజయవాడలో రెండు చోట్ల లాఠీఛార్జి

బస్‌స్టాండ్‌వద్ద, నార్లవటౌన్ పోలీసుస్టేషన్‌వద్ద పికెటింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 18— పట్టణ కార్యాచరణ సమితి ఆదేశానుసారం నేటి ఉదయం కూడా ఆర్.టి.సి. బస్ స్టాండు వద్ద వివిధ సంఘాలకు చెందిన స్త్రీ పురుషులు పికెటింగ్ చేయగా పోలీసులు 47 మందిని అరెస్టు చేశారు.

నేటి ఉదయం నార్లవ పట్టణ పోలీసు స్టేషన్ వద్ద పటమట సంఘర్ష సమితి ఆధ్వర్యాన 14 మంది పురుషులు, ఎనిమిది మంది స్త్రీలు పికెటింగ్ చేయగా వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు.

నేడు మొత్తం అరెస్టు అయినవారి సంఖ్య 81 దాకా వున్నది.

పోలీసులచే లాఠీచార్జి

నేటి ఉదయం ఏడు గంటల సమయంలో ఆంధ్ర ప్రజా సంఘానికి చెందిన మహిళా సభ్యులు విజయలక్ష్మి 16 మంది స్త్రీ ఆర్ ఆపోజిషన్ సభ్యులు శ్రీ హరినాథ్, శ్రీమతి మల్లికాంబ, డాక్టర్ ఎన్. సత్యనారాయణతో సహా పోలీసులు అరెస్టుచేశారు. తదుపరి వారిని వదలివేశారు.

తరువాత రెండు జట్లకు చెందిన సత్యాగ్రహులు బందరు రోడ్డుమీద పికెటింగ్ చేయగా వారి నందరిని పోలీసులు అరెస్టు చేశారు.

నార్లవపారి సూర్యారావుపేట మహిళా మండలి, కంసాలిపేటకు చెందిన స్త్రీలు కంట్రోలురూము వద్ద పికెటింగ్ చేయగా పోలీసులు వారిని కూడా అరెస్టు చేశారు.

అరెస్టు అయిన మహిళలు కొందరు పోలీసు వ్యాన్‌లో ఎక్కడానికి నిరాకరించగా ఆడపోలీసులు, అది హోంగార్డులు వారినందరిని బలవంతంగా ఎక్కించడంతో అక్కడి కొంతఉద్రిక్తత ఏర్పడింది కొంత మంది స్త్రీలు తాము రేపు జరుగబోయే బంద్ కాగితాలను పంచిపెట్టుటకు మాత్రమే వచ్చామని, తాము సత్యాగ్రహం చేయడానికి రాలేదనిచెప్పారు. అయినాఒక యువతి తమ చెవిరింగ్ పోయిందని తెలియచేసింది. పోలీసులు వారినికూడా వ్యాన్‌లో ఎక్కించి, అది పోలీసులు, హోంగార్డుల సహాయంతో మూడవ ఎట్టణ పోలీసు స్టేషన్‌కు పంపివేశారు.

ఇంతలో బందరు రోడ్డువైపు నుంచి పెద్దలు బందుమీదుగా కొన్ని జీపులు, దాన్లు వచ్చి గోపాలరెడ్డిరోడ్డు మీద వున్న కంట్రోలురూము సమీపంలో పడడం ప్రారంభించాయి.

ఒక ఇటుక అక్కడే పోలీసు వ్యాన్‌ను బాగుచేస్తున్న డ్రైవరుమీద పడింది.

(మిగతా 3 వ పేజీలో)

కుర్దారోడ్డు రైలు స్టేషన్‌వద్ద పోలీస్ కాల్పులు

ఒకని మరణం: ముగ్గురికి గాయాలు

భువనేశ్వర్, ఫిబ్రవరి 18— ఇక్కడకు 10 కిలోమీటర్ల దూరంలోని కుర్దారోడ్డు రైల్వేస్టేషన్ వద్ద ప్రయాణికుల రైలుకు నిప్పు పెట్టిన అయిదు వేల మంది ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా, ఒకరు మరణించారు. ముగ్గురికి గాయాలు తగిలినవి.

ప్రదర్శకులు రైలును చుట్టుముట్టి నిప్పు పెట్టగా పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చిందని అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

గాయపడినవారిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

కర్ఫ్యూ ధిక్కరించినందుకు 100 మంది అరెస్టు

కటక్ మునిసిపాలిటీ ప్రాంతంలో గత రాత్రి విధించిన కర్ఫ్యూ ధిక్కరించినందుకు సుమారు 100 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

నేడే పార్లమెంటు బడ్జెట్టు సమావేశం ప్రారంభం

ఆంధ్రులకు రాష్ట్రపతి తిరిగి విజ్ఞప్తిచేసే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— పార్లమెంటు బడ్జెట్టు సమావేశాన్ని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రేపు ప్రారంభిస్తారు. ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించే సందర్భంలో రాష్ట్ర భవిష్యత్తు సమస్యను చర్చించి, పరిష్కరించడానికిగాను శాంతియుత పరిస్థితులు నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్‌కు మరొకసారి విజ్ఞప్తి చేయవచ్చునని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ సమస్యతోపాటు, ఆహార పరిస్థితి, ధరల పెరుగుదల, ఉత్పత్తి, వేతనాలు, పారిశ్రామిక సంబంధాలతోసహా ఆర్థిక సమస్యలు పార్లమెంటుదృష్టికి ప్రధానంగా వస్తుందనికొంటున్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ 1973-74 సంవత్సరానికి బడ్జెట్టును ఫిబ్రవరి 28 వ తేదీన సభకు సమర్పిస్తారు.

ఉభయసభలలోను రాష్ట్రపతి ప్రసంగంపైన్నూ, రైల్వే, సాధారణ బడ్జెట్‌లపైన చర్చ, మంత్రివర్గాలు బలపద్దులపై చర్చలు జరుగుతాయి.

రాష్ట్రపతి ప్రసంగంలో ఆహారధాన్యాలలోకు వ్యాపారం స్వాధీనం గురించిన ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావించగలరని తెలుస్తున్నది.

సికింద్రాబాద్-బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ రైలు రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 18— సికింద్రాబాద్‌లో నేడు బయలుదేరవలసిన సికింద్రాబాద్-బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను, రేపు బెంగుళూరులో బయలుదేరవున్న బెంగుళూరు-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌నురద్దుచేసినట్టు దక్షిణమధ్య రైల్వే కార్యాలయంవారు ప్రకటించారు.

నేటినుంచి సమ్మెలో చేరాలి

తెలంగాణాలోని ఆంధ్ర జూనియర్ ఇంజనీర్లకు రాష్ట్ర కార్యాచరణ కమిటీ కన్వీనర్ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 18— తెలంగాణా ప్రాంతంలోని పి.డబ్ల్యు.డి., ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., వంటాయితీరాజ్, రోడ్లుభవనాలు, ప్రజారోగ్య శాఖలవంటి వివిధ శాఖలలో పని చేస్తూ ఇంతవరకూ సమ్మెలో చేరని ఆంధ్ర జూనియర్ ఇంజనీర్లు రేపటినుంచైనా తెలంగాణాలోని సమ్మెలో తమ సంఘీభావం తెలియజేస్తూ చేరాలని ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ల కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఎస్. వి. ఆర్. కె. ప్రసాద్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర జూనియర్ ఇంజనీర్లు సమ్మె ప్రారంభించి నేటికి 70 రోజులైంది.

ఆంధ్రుల ఇళ్ళందులు తొలగించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కేంద్రనాయకులకు కార్యాచరణ కమిటీ విజ్ఞప్తిచేసింది. కేంద్ర నాయకులు పరిస్థితిని అవగాహన చేసుకొని, సకాలంలో ఆంధ్రుల కోర్కెను అంగీకరించకపోతే, తీవ్రపరిణామాలు సంభవిస్తాయని ఆయన హెచ్చరించారు.

జూనియర్ ఇంజనీర్లకు రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 18— ఆంధ్ర ప్రాంతంలో గత డిసెంబరు ఏడవ తేదీ నుంచి సమ్మె చేస్తున్న జూనియర్ ఇంజనీర్లు, ఫిబ్రవరి 20 వ తేదీలోపల విధులలోచేరితే, వారిపట్ల ఉదారంగా వ్యవహరించడం జరుగుతుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు శ్రీ కె. ఉమాపతి నేడొక పత్రికా ప్రకటన చేశారు.

సమ్మెవల్ల విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై దాని ప్రభావం వుందని, పొదుపు ఇస్తున్నది పడుతున్నారని తెలుస్తున్నది.

పెండ్లి పిలుపు

మా
ద్వితీయ పుత్రిక
చి॥ సౌ॥ కృష్ణజ్యోతిని

బొంబాయి కాపురస్తులు కొడాలి కృష్ణదాసుగారి ప్రథమ పుత్రుడు
చి॥ సాయి రాంకు

యిచ్చి హైద్రాబాద్-16. దేవగంపేటలో 1-10-66. "అన్నపూర్ణ" భవనమునందు ది. 21-2-73 వ తేదీ రాత్రి 4-40 నిమిషములకు (అనగా 22-2-73వ తేదీ 4-40 A.M.కు) వివాహము జరుపబడును.

తపాలా, రవాణా సౌకర్యములు లేనందువల్ల బంధు మిత్రులు, ఎల్లహ దీనినే మా వ్యక్తిగత ఆహ్వానముగా భావించి, పరివారముగా విచ్చేసి మమ్మానందింపజేయ ప్రార్థన.

ఇట్లు,
పటమటలంక, విజయవాడ-6. } పల్లూరు వెంకట సుబ్బారావు, " సౌభాగ్యవతి.

'పోటీ ప్రభుత్వాన్ని వెంటనే ఏర్పాటుచేయాలి'

కృష్ణాజిల్లా ఆంధ్రసేన మహాసభ తీర్మానం

అధ్యక్షుడుగా శ్రీ సుంకర మురళీధరరావు ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఇందుదు, ఫిబ్రవరి 18— ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంలో తక్షణమే పోటీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కృష్ణాజిల్లా ఆంధ్రసేన మహాసభ విన్న ఇక్కడ ఏకగ్రీవంగా తీర్మానించింది.

నిన్న సాయంత్రం ఇక్కడి లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో జరిగిన కృష్ణాజిల్లా ఆంధ్రసేన మహాసభకు రాష్ట్రీయ మీటింగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి.ఎల్. నరసింహారావు అధ్యక్షత వహించారు.

జిల్లా నలుమూలలనుంచి 250 మంది ప్రతినిధులు హాజరైనారు.

కృష్ణాజిల్లా మాజీ యువజన కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ సుంకర మురళీధరరావు కృష్ణాజిల్లా ఆంధ్రసేనకు అధ్యక్షులుగా ఎన్నికైనారు. కార్యవర్గాన్ని మీయుమించుకునే అధికారం వారికి అప్పగించారు.

ఢిల్లీ వెళ్ళిన కాంగ్రెసు మాజీ మంత్రుల పైకి తిరిగి విరసిస్తూ తీర్మానించారు.

ఉద్యమాన్ని ఆసరాగా తీసుకొని వ్యాపారులు, వ్యాపార సంస్థలు నిత్యావసర వస్తువుల ధరలను పెంచి అమ్ముతుంటే ఆంధ్రసేన కార్యకర్తలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యమాన్ని ఉధృతంచేయాలని కోరారు.

ఎన్. జి. ఓల పేరుతో వసూలుచేసిన ధనధాన్యాదులను వారి స్వంత బొక్కసంలో వేసుకోకుండా లక్షణమే ఎన్. జి. ఓ. లకు అందజేసి వాటి లెక్కలను అందరికి తెలియజెప్పాలని కోరుతూ తీర్మానించారు.

బహిరంగసభ స్థానిక ఆంధ్రసేన అధ్యక్షులో లేడీస్ రిక్రియేషన్‌క్లబ్ బహిరంగ వేదికపై జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభకు జిల్లా ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ సుంకర మురళీధరరావు అధ్యక్షత వహించారు.

స్థానిక ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ తూమాటి ప్రభాకర్ స్వాగతం చెప్పారు.

శ్రీ మురళీధరరావు ప్రసంగం

శ్రీ సుంకర మురళీధరరావు ప్రసంగిస్తూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ఇందుదు నుంచి ప్రారంభమైనదని, భారత స్వాతంత్ర్య పోరాటంకూడా ఇక్కడనే ప్రారంభమైనదని, చారిత్రక ప్రాంతం, పరమ పవిత్రమైన పట్టణమగుటవల్ల ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సిద్ధించడం తత్యమని హృద్వాంతరాలమధ్య తన ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు.

శ్రీ వి. వి. సుబ్బారెడ్డి నాయకత్వంలో కాంగ్రెసుకు రాజీనామాలు యిచ్చిన ఫలితాలు ఆశించినంతగా కానరావడం లేదన్నారు. ఆంధ్ర మాజీ మంత్రుల పోకడలను ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఆంధ్రసేన రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి.ఎల్. నరసింహారావు ప్రసంగిస్తూ ఆల్ టి.సి. బస్సులు నడపాలని ఆదేశిస్తే ఉద్యమం చల్లారి పోతుందని ఆయన ఆరోపించారు.

రామాలయం లేని గ్రామం వున్నదేమో కాని, ప్రత్యేక రాష్ట్రం కోరే శిబిరం ప్రతి గ్రామంలో వున్నదన్నారు.

శ్రీ పేర్ని కృష్ణమూర్తి

ఆంధ్ర ప్రజా పరిషత్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ పేర్ని కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ప్రతి ఆంధ్రుడు సక్రమరీతిన్ని చేపట్టవలసిన పరిస్థితి ఏర్పడుతున్నదని. కొంతమంది కాంగ్రెసు శాసనసభ్యులు తామ ప్రజలకు భయపడి ఉద్యమంలో చేరామని, తాము సమైక్యతావాదులమని తెలుపుతూ శంకర్ దయాళ్ శర్మకు ఉత్తరాలు వ్రాయడం జరిగిందని విల్లడించారు. అట్టి వారి ధోరణిని తీవ్రంగా ఖండించారు. హోంగార్డులు, ఆంధ్ర పోలీసులు ఉద్యమంలో చేరాలని కోరారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వచ్చే వరకు పోలీసులు డ్రెస్సులు వేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రసేన నాయకుడు శ్రీ కొల్లి రాఘవేంద్రరావు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సిద్ధించేవరకు ఆంధ్ర సేనకు విశ్రాంతిలేదని చెప్పారు. తుపాకిగుండ్లకు ఆంధ్రసేన ముందువుంటుందని. ఆంధ్ర ప్రజ ఆంధ్రసేన వెనుకవుంటే చాలునని విజ్ఞప్తిచేశారు.

కృష్ణాజిల్లా వెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షుడు శ్రీ కొణకళ్ళ గణపతి, గుడివాడ ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ హేమాంబరరావు, కుమారి జె విజయలక్ష్మి, కుమారి చలసాని రమాదేవి, రాష్ట్ర సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు, శ్రీ జొన్నలగడ్డ రామకృష్ణమూర్తి, శ్రీ యలమంచిలి శివాజీ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ సుంకర సత్యనారాయణ

ఆంధ్రరాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ ప్రసంగిస్తూ సమస్య పరిష్కారానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అవసరమైతే తాను రాజీనామా యిస్తానని అన్నారు. ఆ ప్రకటనకు ఆంధ్రజాతి మోసపోలేని. చివరి బిందువుగా మనం భావించుకోవాలని. మన సమస్య పరిష్కారమార్గాన కుదించి దేశాన్నే పెడత్రోవ పట్టించాలని చూస్తున్నారని చెప్పారు.

ఆంధ్రప్రజల హృదయాన్ని, ఆవేదనను, ఆందోళనను, ఆకాంక్షను ప్రధాని అర్థం చేసుకోకపోవడం విచారకరమన్నారు.

పెద్దవారిని వెనక్కునెట్టి పసిపిల్లలు యువకులు నిరాహారదీక్షలు చేస్తూ వీరోచితంగా సి. ఆర్. పి తో పోరాడుతున్నారని, ఆంధ్రచరిత్రలో ఈ ఘట్టం అద్వితీయమని అన్నారు.

నేడు జరిగే పార్లమెంటులో ప్రధాని పెద్ద సమస్యను ఎదుర్కొనవలసివుంటుందని, అందుచేతనే అందోళనచెంది రాజీనామాచేసిన మంత్రులను రప్పించుకున్నారని అన్నారు.

ప్రతి కుటుంబంలో నుంచి ఒక్కొక్కరుగా బొప్పున ఉద్యమానికి అంకితం కావాలని శ్రీ సుంకర విజ్ఞప్తి చేశారు.

శ్రీ తూమాటి ప్రభాకర్ వందన సమర్పణం చేశారు.

ఆంధ్రసేన కృష్ణాజిల్లా మహాసభల సందర్భంగా పట్టణ ప్రధాన వీధులలో జై ఆంధ్ర పతాకతోరణాలతో, స్వాగత బ్యానర్లతో అలంకరించారు.

జిల్లా నుంచి వచ్చిన ప్రతినిధుల గౌరవార్థం శ్రీ బి. రత్నప్రసాద్ ఆనే బాణ్జీ విందు చేశారు.

శ్రీయుతులు కొయిని బసవేశ్వరరావు, చిలంకుర్తి వీరాస్వామి అనే అంబులు, కొనకళ్ళ నారాయణ, కొనకళ్ళ జగన్నాథరావు, అందె మోహన మురళీధరరావు కార్యక్రమాలను రూపొందించి నిర్వహించారు.

మహిళా విభాగం తీర్మానాలు

స్థానిక ఆంధ్ర ప్రజాపరిషత్ మహిళా విభాగం శ్రీమతి వేమూరి లక్ష్మీ కారద అధ్యక్షతన సమావేశమై ఆంధ్ర ప్రాంతానికి పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలసినదిగా ఉద్యమ నాయకులను కోరుతూ తీర్మానించారు. పోటీ ప్రభుత్వానికి పోలీసువారు పూర్తి మద్దతు ఇవ్వవలసినదిగా ఆంధ్రపోలీసులను కోరుతూ తీర్మానించారు. పోటీ ప్రభుత్వంలో అన్ని రంగాలవారికి ప్రాతినిధ్యం ఇవ్వవలసినదిగా వారు కోరారు.

అన్ని రాష్ట్రాల ప్రజలు ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని బలపరచి కేంద్ర ప్రభుత్వం విధానాలను విరమించాలని కోరారు.

కార్యనిర్వాహక సమితిచే కన్వీనరుగా ఎన్నిక కాబడిన శ్రీమతి దాలిపర్తి లలితా దేవిని అభినందించారు.

"అంధ్రోద్యమ ఆశయం ఇందిర రాజీనామా కాదు"

శ్రీ సుంకర స్పష్టీకరణ

ఇందుదు, ఫిబ్రవరి 18— ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ సుంకర సత్యనారాయణ ఇలా ప్రకటిస్తున్నారు:

ఆంధ్రప్రదేశ్‌లో నేటి సమస్యకు తన రాజీనామా పరిష్కార మార్గమైనట్లయితే అందుకు తాను సిద్ధంగా వున్నట్టు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించడం హాస్యాస్పదం. గతనాలుగు మాసాల నుంచి ఆంధ్రలో జరుగుతున్న మహోద్యమంలో ఇందిరా గాంధి రాజీనామా ఇవ్వవలసినని ఎవ్వరు కోరలేదు. గత 16 సంవత్సరాలుగా ఉభయప్రాంతప్రజలు ఒకే రాష్ట్రంలో వుండి సమైక్యతా ప్రయోగంచేసి ఇక ఎట్టి పరిస్థితులలోను కలసి వుండడం వీలుకాదనిగ్రహించి ఉభయ ప్రాంతాలలోని ప్రజలు ఎట్టిజోక్యం లేకుండా స్నేహపూర్వకంగా రాష్ట్రవిభజన కోరుతుంటే, అసలు సమస్య మరుగువరచి తాను రాజీనామాకు సిద్ధం అంటూ ప్రకటించడం మరింత విడ్డూరం.

"దీనివలన భారతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలలో అపోహలు కల్పించి, ఈ జరిగే ఉద్యమం అంతా తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంగా చిత్రీకరించి సమస్యను పెడత్రోవపట్టించేట్టు చేసే ప్రయత్నమే. ఇందిరా గాంధి ఆర్థిక విధానాలు గురించిగాని, తాను పేద ప్రజల అభివృద్ధికై చేయబోతున్నట్లు చెప్పే ప్రణాళికలను గురించిగాని ఈనాడు ఆంధ్రప్రజలు చర్చించడంలేదు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతంలోని ప్రజలు ఏకగ్రీవంగా కోరుతున్నది రాష్ట్ర విభజనయే. దానికి సూటిగా సమాధానం చెప్పడానికి బదులు, ముందు ప్రశాంతవాతావరణం కలుగజేయవలెనని ప్రకటించడం రాజకీయపు ఎత్తుగడ అని స్పష్టం. ప్రశాంత వాతావరణం అంటే విద్యార్థులు, విద్యాలయాలు, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్ళి ఉద్యమాన్ని నిలుపుదల చేయడమే ప్రధాన మంత్రి ఉద్దేశం. అయితే అది మాత్రం కల్ల అని నేను స్పష్టం చేయదలచాను."

విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యా ప్రమాణాలను కాపాడడానికి త్రిముఖంగా రోజు ఆంధ్రసేన కార్యకర్తలు పరిపరిగా పాల్గొని బంద్‌ను ఇతర కార్యక్రమాలను జయప్రదం చేయగలరని విశ్వశిస్తున్నాము.



శ్రీ సూరెడ్డి రామబ్రహ్మం మృతి

ప్రముఖ వాణిజ్యవేత్త

విజయవాడ, ఫిబ్రవరి 18— ప్రముఖ వాణిజ్యవేత్త, నేషనల్ లితో ప్రింటర్సు మేనేజింగ్ పార్టనర్ శ్రీ సూరెడ్డి రామబ్రహ్మం నేటి ఉదయం మెదడు రక్తనాళాలు తెగిపోవడంవల్ల పది గంటలకు ఆకస్మికంగా మరణించారు.

ఆయన వయస్సు 52 సంవత్సరాలు.

ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీ కాళహస్తిలో ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18— శ్రీకాళహస్తి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యాన విన్న వీర కాకాని చౌక్ వద్దనుంచి పెద్ద ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో స్త్రీ పురుషులు, బాల బాలికలుకూడా పాల్గొన్నారు. జై ఆంధ్ర పతాకాలతో జరిగిన ఆ ఊరేగింపు సుమారు రెండు వర్గాంగుల పొడవున సాగింది ఈ సందర్భంలో బాణ సంచా కూడా పేల్చారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని. కేంద్ర ఆంధ్రమంత్రులు రాజీనామా చేయాలని వినాదాలు చేశారు.

నరసాపురంలో 36వేలమంది సామూహిక నిరశన దీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, ఫిబ్రవరి 18— ప్రత్యేక రాష్ట్రం కోరుతూ సుమారు మూడువేలమంది ఆందోళనకారులు నేడిక్కడ సామూహిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఇందుకోసం ఆర్. టి. సి. బస్సుస్టాండ్ నుంచి జైహింద్ జనరల్ స్టోర్సువరకు మెయిన్ రోడ్డుపై షామియానా ఏర్పాటు చేశారు.

నిరాహారదీక్షలో పాల్గొన్నవారిలో ఆరు సంవత్సరాలనుంచి 80 సంవత్సరాల వయస్సుగల వృద్ధులువరకు వున్నారు.

"రక్తంధారవోసి రాష్ట్రం సాధిస్తాం" "ఎత్తిపట్టెండా దింపం" అని నినాదాలు చేశారు. విద్యార్థి సంఘం, మునిసిపల్ కార్మికులు, ఉపాధ్యాయసంఘం, న్యాయవాదుల గుమాస్తాల సంఘం, ఆంధ్రటీచర్స్ ఫెడరేషన్, రైస్ మిల్లర్సు అసోసియేషన్, లేబర్ యూనియన్, డాక్టర్లు, వై. ఎన్. కళాశాల సిబ్బంది, శివాజీ డ్రామెటిక్ అసోసియేషన్ ఇతరవెనుకబడిన తరగతుల సంఘాలకు చెందినవారు ఈ నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

పట్టణ కొర్యావరణ సమితి అధ్యక్షుడు శ్రీ సి. ఎస్. ప్రకాశరావు, మునిసిపల్ చైర్మన్ శ్రీ సిహెచ్. లక్ష్మణరావు, మోటూరు సుబ్బారావు, లక్ష్మణరావు, సత్యనారాయణమూర్తి, విద్యార్థి యూనియన్ కార్యదర్శి మహిమూన్లా కూడా నిరాహార దీక్షలో పాల్గొన్నారు. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

ఆంధ్రసేన కార్యకర్తలకు విజ్ఞప్తి

విజయవాడ ఫిబ్రవరి 18— ఆంధ్రసేన కేంద్ర కార్యవర్గం ఇలా ప్రకటిస్తున్నది:

'ఫిబ్రవరి అయిదవతేదీన ఆంధ్రసేన కేంద్ర కార్యదర్శం పట్టాభి కార్యక్రమంలో ప్రభుత్వ వాహనాలను వెనుతిరుగనియరాదని చెప్పాము. కాని 15 వ తేదీన కారంచేడులో జరిగిన సమస్యలు కమిటీ ఆర్.టి.సి. బస్సులను తిరుగనివ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ సమస్యలు సంఘంలో ఆంధ్రసేనకు సత్యత్వం లేదు. అతీర్మానంలో ఆంధ్రసేన భాగస్వామికాదు.

ఆంధ్రసేన కార్యకర్తలు పై తీర్మానానికి కట్టుబడి వుండనవసరంలేదు. ఫిబ్రవరి అయిదవ తేదీన ఇచ్చిన పిలుపు ప్రకారం ఆర్. టి. సి. బస్సులను నడపనీయరాదు. పికెటింగ్ చేసిగాని లేదా వీలైన తొలిన ఎద్దతులను ఉపయోగించి కాని ఆర్. టి. సి. బస్సులను రోడ్లపై తిరుగనివరాదని ఆంధ్రసేన కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాము

ఫిబ్రవరి 19 వ తేదీన తెలంగాణావారు. ఆంధ్రలో అన్ని సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపును ఆంధ్రసేన సమర్థిస్తున్నది. అ దినాలలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత చిన్నాభిన్నం కాకముందే అ దినాలను ఉపసంహరించి, ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

"నేటి బంద్‌ను జయప్రదం చేయండి"

శ్రీ జూపూడి, కొమరగిరిల విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 18 — కాపు మండలి సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, ఆంధ్ర కేంద్ర కార్యవరణ సమితి కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ఇలా ప్రకటిస్తున్నారు:

ఈ నెల 19 వ తేదీన ఆంధ్ర, తెలంగాణాలలో నిర్వహించవున్న 'బంద్' కేంద్రానికి కనువిప్పు కావాలి. ఒక రోజున రాష్ట్ర విభజన కోసం ఇరు ప్రాంతాలలో బంద్ కార్యక్రమాన్ని చేపట్టడం, ఇరు ప్రాంతాల ప్రజలు సోదరభావంతో విడిపోవాలనిగట్టిగా కోరుతున్నారనే దానికి నిదర్శనం. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించే లక్ష్యంతో ఇరు ప్రాంతాల ప్రజలు శాంతియుతంగా, సమైక్యంగా పోరాడుతుండడం విశేషం. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోను ఇటువంటి సమష్టి కార్యక్రమం ఇప్పటివరకు ఎక్కడా, ఎవ్వరూ చేపట్టలేదు.

"ఈ ప్రాంతాల ప్రజల ఏకైక లక్ష్యమైన రాష్ట్రవిభజనను, 19 వ తేదీన సమావేశం కానున్న పార్లమెంటులో, ముఖ్యంగా ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు ముక్తకంఠంతో బలపరచాలని, శ్రీమతి ఇందిరా గాంధి విధానాలను, సి. ఆర్. పి. మిలిటరీల అత్యాచారాలను గట్టిగా విరసించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇరుప్రాంతాల ప్రజలు పట్టుదలతో ఈ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతున్నాము."

'ప్రతిష్ఠకు పాకులాడక ప్రత్యేక రాష్ట్రం ప్రకటించాలి'

ప్రధాని శ్రీమతి గాంధికి శ్రీ డి. బాపయ్య విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 18— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రతిష్ఠకు ప్రాకులాడక వెంటనే రాష్ట్రం ప్రకటించడం రాజనీతి కాగలదని ఆంధ్రప్రదేశ్ లైసెన్సీయేట్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు శ్రీ డి. బాపయ్య నేడొక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుంటుపడింది. విధులులేక అనేక పథకాలు నిలచిపోయాయి. అందువల్ల సి.ఆర్.పి, సైనిక దళాలలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత చిన్నాభిన్నం కాకముందే ఆ దళాలను ఉపసంహరించి, ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జెయిళ్ళలో దుర్భరస్థితి

డిటెన్యూగా విడుదలైన తాటిపర్తి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, ఫిబ్రవరి 18— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమం సందర్భంగా ఒంగోలు పట్టణంలో అంతరంగిక భద్రతాచట్టంకింద అరెస్టు అయి, 14 వ తేదీన నెల్లూరు సెంట్రల్ జైలునుంచి విడుదలయి వచ్చిన ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ తాటిపర్తి సుబ్బారెడ్డి ఈ కింది విధంగా ప్రకటిస్తున్నారు:

హంతకులు, ఇతర నేరస్తుల కొరకు నియోగిస్తున్న నెల్లూరు జిల్లా జైలు పెట్టులలో డిటెన్యూలను నిర్బంధించి వారికి కావలసిన కనీస సౌకర్యాలైన గాలి, వెలుతురు, పాయఖానా మొదలయిన సౌకర్యాలనైన కలుగజేయడం లేదు. అధికారులు నిర్లక్ష్యమైన వైఖరిని అవలంబిస్తున్నారు.

నెల్లూరులో కలరావ్యాధి వ్యాపించివున్నా కూడా డిటెన్యూలు త్రాగే మంచినీటిలో కనీసం కలరా విరోధక మందులైనా కలిపి పరవరా చేయలేదు.

డిటెన్యూలు తమను కనీసం ఇతర జైళ్ళకైనా మార్చవలెనని అధికారులకు పెట్టుకొన్న విజ్ఞప్తులను పాటించేయలేదు."

అమరణదీక్ష

ఒంగోలు, ఫిబ్రవరి 18— పట్టణ యువజన కార్యావరణ సమితి ఆధ్వర్యాన ఇక్కడి జైఆంధ్ర చౌక్ వద్ద 15 వ తేదీ నుంచి శ్రీ సింగరాజు వెంకటేశ్వర్లు అమరణ నిరాహార దీక్ష జరుపుతున్నారు.

ఆ ధరీ శిబిరంవద్ద 15 వ తేదీ నుంచి మూకుమ్మడిగా రిలే నిరాహారదీక్షలను జరుపుతున్నారు.

కార్యావరణ సమితి ఆధ్వర్యాన 16 వ తేదీ నుంచి గంటపాటు "జై ఆంధ్ర చౌక్" వద్ద ట్రాఫిక్ బంద్ చేస్తున్నారు. కిడ్నాప్స్ రైట్‌గా అమలుజరుస్తున్నారు.

యువజన కార్యావరణ సమితి అధ్యక్షులు శ్రీదాదాపర్ల వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షుడు శ్రీ ఈదుపల్లి సుధాకరరావు, కోశాధికారి శ్రీ కాకే శివరామయ్య, వర్కింగ్ కమిటీ మెంబరు శ్రీ బొమ్మ రాఘవస్వామి గార్తతో సహా 18 మంది సభ్యులను నిన్న పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టులు

15 వ తేదీన ఒంగోలు క్యారియర్ రిపీటర్ స్టేషన్‌మీద 'జైఆంధ్ర' ఎత్తాన్ని ఎగురవేసిన "జైఆంధ్రనగర్" విద్యార్థులు పదిమందిని అరెస్టుచేశారు.

అరెస్టయినవారు: సర్వశ్రీ కాట్రగడ్డ భాస్కరరావు, శెట్టిపల్లి ఆంజనేయులు, అబ్దుల్ఖలీల్, వీరెపల్లి సత్యనారాయణ, మహమ్మద్ అమానుల్లా, కూరాకుల అశోక్, గొరిశెట్టి ఆంజనేయులు, షేగ్‌జాన్, టి. చెంచురామయ్య, కరేటి రంగారావు.

కార్మికుల ఊరేగింపు

ప్రకాశంజిల్లా మఠాకార్మికులు 'ఒంగోలు బంద్' జరిపి, ప్రభ్రాండమైన ఊరేగింపును కర్రసాములు, వేషాలు, వాయిద్యాలతో ప్రత్యేకాంధ్రను కోరుతూ మొన్న జరిపిన సభకూడా జరిపారు.

20 వ తేదీన జిల్లా వైద్య విద్యార్థుల సమావేశం

ఒంగోలు, ఫిబ్రవరి 18— ప్రకాశం జిల్లా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ వల్లూరి రాఘవరావు ఈ కింది విధంగా తెలియచేశారు.

ప్రకాశం జిల్లా వైద్య విద్యార్థి సంఘం సమావేశం ఒంగోలు రంగరాట్ జై ఆంధ్ర నగర్ క్లాస్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో 20 వ తేదీ ఉదయం పది గంటలకు ప్రారంభమవుతుంది. ప్రకాశం జిల్లాలో వి వైద్య విద్యార్థు లందరు హాజరు కావలెనని కోరుతున్నాము. ఇతర వివరాలు అదంకి బస్సుస్టాండులోని కార్యాలయంలో తెలుసుకొనవచ్చు."

ఆంధ్ర సేన, యంగ్‌టర్క్సుచే కిరసనాయిల్ పట్టివేత

రాజమండ్రిలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 18—రాజమండ్రి వాణిజ్య మండలి డైరెక్టర్లు, మేనేజింగ్ కమిటీ సభ్యులు నిన్నరాత్రి ఇక్కడ సమావేశమై, రాజమండ్రి కేంద్ర కార్యావరణ కమిటీ విజ్ఞప్తి మనుసరించి నిర్దిష్ట ప్రాంతాలలో కందీపవ్వు, పేరుశెనగనూనె న్యాయమైన ధరలకు అమ్మడానికి ఏర్పాట్లు చేసేందుకు నిర్ణయించారు. సమావేశానికి శ్రీ ఎ. సి. వై. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రసేన, యంగ్‌టర్క్సు ఆదర్శం

ఆంధ్రసేన సభ్యులు, యంగ్‌టర్క్సు పట్టణంలోని అల్కాట్ గార్డెన్స్‌వద్ద, మరికొన్ని ఇతర ప్రాంతాలలోని దుకాణాలలో దొంగ పిల్లలు జేసిన కిరసనాయిలను పట్టుకొన్నారు. ఆ కిరసనాయిల్‌ను నిర్ణయించిన ధరకు అమ్మివేశారు.

రాజమండ్రి మహమ్మదీయులు మహమ్మద్‌గాలిబ్ అధ్యక్షతన ఆబంకార్ మసీదు వద్ద నిన్నరాత్రి సమావేశమై ప్రత్యేకఆంధ్ర రాష్ట్రంకోసం ప్రార్థనలు జరిపారు. వచ్చే 20 వ తేదీన ఊరేగింపు జరపాలని నిర్ణయించారు. మహమ్మద్ గాలిబ్ అధ్యక్షులుగా 36 మంది సభ్యులుగల ఒక కమిటీని ఎన్నుకు చేశారు.

నిషేధాజ్ఞలు ధిక్కరించి, అక్రమ సమావేశమైనందుకు దేవీచౌక్‌వద్ద 29 మందిని, పోర్టుగేటువద్ద 16 మందిని, ఆందోళనకారులను పోలీసులు నిన్న రాత్రి అరెస్టు చేశారు.

ఆంధ్రప్రాంతం వర్కులు సందర్భంలో రాజమండ్రి పందిరింపజేయలేనందని వాతకాంగ్రెసు నాయకుడు శ్రీ విజలిరాజుకు స్థానిక పాతకాంగ్రెసు కార్యదర్శి శ్రీ అశోక్ కుమార్‌జైన్ విజ్ఞప్తిచేస్తూ టెలిగ్రామ్ ఇచ్చారు.

స్టేట్‌బ్యాంకి కాలనీ

ఇక్కడ స్టేట్‌బ్యాంకి హౌసింగ్ కాలనీకి ఏజెంటు శ్రీ పి. కనకరాజు మొన్న ప్రారంభోత్సవం చేశారు. లక్షన్నర రూపాయల వాటాధనంతో తమ సొసైటీ 1969 లో రిజిష్టరైందని. వడ్డీలేకుండా స్టేట్‌బ్యాంకి ఆరు లక్షల రూపాయలు ఋణంగా ఇచ్చిందని కార్యదర్శి శ్రీ వి. వి. రమణమూర్తి తమ నివేదికలో తెలియచేశారు. కాలనీలో 42 ఇళ్ళు నిర్మించారు.

దేవత రామమోహనరావు మెమోరియల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు మొన్న ఇక్కడ వీరేశలింగం జూనియర్ కళాశాల కార్యదర్శి శ్రీ పేడూరి సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ మారిశెట్టి నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. క్లబ్ చిహ్నాన్ని డాక్టరు కె. వి. చెరియన్ ఆవిష్కరించారు శ్రీ దేవతనుదాకర్, శ్రీ ఎమాన్యుల్ జోసెఫ్, శ్రీ భాస్కరరావు సభలో ప్రసంగించారు.

శ్రీకాకుళం జిల్లాలో పోలీసు కాల్పులపై న్యాయవిచారణ

ప్రభుత్వానికి పార్లమెంటు సభ్యుడు శ్రీబి.రాజగోపాలరావు విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 18— శ్రీకాకుళం జిల్లా పొందూరులో గత ఆదివారం నాడు జరిగిన పోలీసు కాల్పులలో అయిదుగురు మృతి చెందారని. పలువురు గాయపడ్డారని పేర్కొంటూ పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు ఒక ప్రకటన చేశారు.

పొందూరులో కాల్పులు జరిగిన ప్రదేశాన్ని తాను సందర్శించి, నాటి సంఘటన గురించి పెక్కుమంది స్థానికప్రముఖులతో మాట్లాడానని వారు చెప్పిన దానినిబట్టి కాల్పులు జరిగే సమయంలో అక్కడ పరిస్థితి మామూలుగా వున్నదని. పోలీసులు కాపాలని విస్కారణంగా కాల్పులు జరిపినట్టుగా తోస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

పొందూరు సన్నిధిదారు ఉత్పత్తి అయ్యే ప్రముఖ పాదీ ఉత్పత్తి కేంద్రంగా పేరు పొందిందని అక్కడి ప్రజలు సర్వదా ప్రశంసించగా గడుపుతుంటారని. అలాంటి చోట పోలీసులు దారుణకాండ జరిపారని కాల్పులు జరిపారని శ్రీ రాజగోపాలరావు ప్రకటనలో వివరించారు.

ఇక్కడిలో జరిగిన పోలీసు కాల్పులలో గాయపడినవారిని కూడా తాను చూచినట్టు ఆయన తెలిపారు.

గత నెల 27 న శ్రీకాకుళంలో పోలీసులు జరిపిన దౌర్జన్య చర్యల గురించి ఆయన ప్రస్తావించారు.

శ్రీకాకుళం జిల్లాలో జరిగిన పోలీసు కాల్పులు, వారు ప్రజలపై చేసిన దౌర్జన్య కాండపై న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వానికి శ్రీ బి. రాజగోపాలరావు విజ్ఞప్తిచేశారు.

మాజీ పి.సి.సి.సభ్యుడు ఇప్పిలి తోగారావు, జిల్లా యాక్షన్ కమిటీ చైర్మన్ శ్రీ సిగిరెడ్డి అప్పారావు తనతోపాటు జిల్లాలో పర్యటించినట్టు ఆయన పేర్కొన్నారు

శ్రీకాకుళంజిల్లా ఎన్. జి. ఓలకు సహాయం

శ్రీకాకుళంజిల్లాలో సమ్మెలో పాల్గొంటున్న ఎన్. జి. ఓలకు ఆర్థిక సహాయం చేయడానికి అమలుదారవలప సమితి అధ్యక్షుడు శ్రీ బి. నరసింహారావు లక్షరూపాయల నిధిని చేకరించి ఆ మొత్తంలో 50 వేలు జిల్లాలోని ఎన్. జి. ఓలకు మరో 50 వేలు సమితి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అమలుదారవలపని ఎన్. జి. ఓలకు పంచిపెట్టినట్టు శ్రీ రాజగోపాలరావు ప్రకటనలో తెలిపారు.

మునిసిపల్ ఇంజనీరు శ్రీ కె. సత్యనారాయణ, మునిసిపల్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ జి. విరభద్రరావు 8 వేల రూపాయల మొత్తాన్ని ప్రజలనుండి విరాళాల రూపంలో వసూలు చేసి ఆ మొత్తాన్ని సమ్మెలోపాల్గొంటున్న మునిసిపల్ ఉద్యోగులకు పంచిపెట్టారు. శ్రీ చౌదరి సత్యనారాయణ ఎన్. జి. ఓలకు 16 బస్తాల ధాన్యం విరాళం యిచ్చారు.

గ్రామం సర్పంచ్ శ్రీపల్లి శెట్టి సూర్యం. పొందూరు గ్రామంలోని పొందూరు మిల్లు అధ్యక్షుడు శ్రీ జి. రామకృష్ణారావు పోలీసు కాల్పులనుబండిస్తూ, ఒక ప్రకటన చేశారు. కాల్పులలో మృతిచెందినవారివల్ల సంతాపం తెలిపారు. పోలీసులు జరిపిన దౌర్జన్యాలను కప్పిపుచ్చుకొనడానికి పోలీసు అధికారులు

విజయవాడలో లాఠీచార్జి

(1 వ పేజీ తరువాయి)

రోడ్డుమీదనే మరికొన్ని లాట్లనడ్డాయి. ఆ ఎక్కడనే విలుచున్న అన్ని పత్రికలకు చెందిన పత్రికా విలేకరులపైకూడ ఎడగల పనే అమానుషంతో వారు ప్రక్కకు తప్పుకొన్నారు.

పరిస్థితి వ్యతిమించుతున్న సమయంలో కంట్రోల్‌రూము వద్ద నేదిపున్న పి ఆర్.పి. వారు అధికారుల అనుమతిపై బందరురోడ్డు మీదకువెళ్ళి అక్కడవున్న జనంపై లాఠీ దాడి చేశారు. వారు మనోరమ కాంపౌండులోకి వెళ్ళి అక్కడవున్నవారిపై కూడా లాఠిచార్జి చేశారు. ఈ లాఠీచార్జి ఐందరులూకుల వరకు కొనసాగింది.

శ్రీ వలంటీర్లు, శ్రీ పోలీసుల మధ్య పోట్లాట

లాఠీలో తీసుకువెళ్ళిన నాల్గవజట్టు శ్రీ వలంటీర్లు. శ్రీ పోలీసులు వ్యానులో వెడుతుండగా వారి మధ్య పోట్లాట జరిగినట్టు తెలిసింది.

ఈ సందర్భంలో వలంటీరు చెన్నుపాటి రత్నకుమారి. చెన్నుపాటి లక్ష్మీరాజీ మరి ఇద్దరు ముగ్గురకు గాయాలు బగలగా నెత్తురు వచ్చినట్లు వారు విలేకర్లు. మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌లో కలుసుకొన్నప్పుడు తెలియచేశారు.

అరెస్టు అయినవారిలో శ్రీమతి వానిరెడ్డి శాంతరత్నం కూడా వున్నారు. తాము రోడ్డుకు అడ్డంగా కూర్చుంటే బలవంతంగా వ్యాను లోకి ఎక్కించడం ఎంతవరకు సబబు మీటింగు నోటీసు పంచిపెట్టేవారిని కూడా ఎందుకు అరెస్టు చేయాలని ఆమె విలేకరులతో అన్నారు.

మహిళా పోలీసులు, మహిళా హోమ్ గార్డులుకూడా తమకు తగిలిన గాయాలను విలేకరులకు చూపించారు.

నాల్గవ పోలీసు స్టేషన్‌వద్ద లాఠీచార్జి

నేటి ఉదయం పటమట సంక్షేమసమితి ఆధ్వర్యాన ఏనిమిదింటి శ్రీలు. 14 మంది విద్యార్థులు పికెటింగ్ చేశారు. అక్కడ 22 మందిని అరెస్టు చేశారు. తరువాత వారిని వదలివేసినట్టు తెలిసింది.

నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్‌వద్ద జరిగిన లాఠీచార్జి, బస్‌స్టాండువద్ద లాఠీచార్జి అమానవమైనవని ఆంధ్ర ప్రజాసంఘం తీవ్రంగా ఖండించింది.

విజయవాడకు ఆర్. టి. సి. బస్సుల రాకపోకలు

నేటి ఉదయం విజయవాడ నుంచి పామర్రు, తెనాలి, గుంటూరు, మాజీపీడు, తిరువూరు, ఏలూరు, జగ్గయ్యపేటలకు మామూలుగా ఆర్. టి. సి. బస్సులు తిరిగాయి.

ప్రయాణికులు కూడా నేడు బస్ స్టాండ్‌కు అధికంగా వచ్చారు. బస్సులన్నీ పూర్తిగా జనాన్ని ఎక్కించుకొని వెడుతున్నాయి.

ఇదే విధంగా బందరు, గుడివాడ డిపోలకు చెందిన ఆర్. టి. సి. బస్సులు కూడ కిరుగుతున్నాయని ప్రయాణికులు అధికంగానే వున్నారని అధికారులు తెలియచేశారు.

డాక్టర్ ఉప్పులపాటి వెంకటరత్నం తీవ్ర నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 18—నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ వద్ద జరిగిన లాఠీచార్జిపై బెజవాడ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఉప్పులపాటి వెంకటరత్నం ఈ విధంగా తెలియచేస్తున్నారు.

"నేడు 4వ టౌన్ పోలీస్ స్టేషన్ గేట్ల వద్ద విద్యార్థులు శాంతియుతంగా కూర్చొని వుండగా పి.ఆర్.పి. పోలీసులు అమానుషంగా లాఠీచార్జి చేయగా 10వ క్లాసు విద్యార్థి రవికుల కేశవరావుకు కంటి వద్ద ముక్కు మీద ప్రమాదకరమైన దెబ్బలు తగిలి రక్తం కారుతుండగా వెంటనే వైద్యంచేయించడం పోలీస్ కంట్రోల్ రూంకు తీసుకొనివెళ్ళి అక్కడ కూడా వైద్యం చేయించక పడవేసి పి.ఆర్.పి. డాక్టరుగారికి కబురుచేయించినారని నేను వెళ్లి అడుగగా చెప్పారు. నేను ఆ విద్యార్థిని చూచి ఆ దెబ్బలు ప్రమాదకరమైనవో కాదో నిర్ధారణ చేస్తానని పోలీసువారిని కోరగా వారు నిరాకరించారు. ఆ వ్యక్తికి రక్తం కారుట ఆగకపోయినను. దెబ్బలు తగిలి ఇంజక్షన్‌లు ఇవ్వకపోయినను ప్రమాదమని వారిని హెచ్చరించి మీరు విజయవాడ గవర్నమెంటు ఆస్పత్రి మార్చరీ వెంటెంటు గారికైనా చూపించవలసిందిగా కోరగా పి. ఆర్. పి. డాక్టరు వస్తారని సమాధానం చెప్పారు".

"గాయపడిన ప్రజలను గవర్నమెంటు డాక్టరుకు చూపించక, దగ్గరలోవున్న గవర్నమెంటు డాక్టరుగారిని పిలవక దూరంగా వున్న పి. ఆర్. పి. డాక్టరును పిలిపించడం చాలా నిదానకరమైన పనిదుమని నేను తెలియజేశాను. తరువాత పి. ఆర్. పి. డాక్టర్ వచ్చి తాను ఏమీ చేయలేక గవర్నమెంటు ఆస్పత్రికి పంపించారు. ఈ విద్యార్థితోపాటు విరమాచనేని సుబ్రహ్మణ్యేశ్వరావును, మరి ఇద్దరిని కూడా గవర్నమెంటు ఆస్పత్రికి పంపినారు. వీరికి గిట్టి లాఠీదెబ్బలు తగిలినవి. దగ్గరకోసం కేశవరావును ఆస్పత్రిలో వుంచి చికిత్స చేస్తున్నారు. దెబ్బలుతగిలి రక్తము కారుతున్న విద్యార్థులనుచూసి వైద్యము చేయుటకు నడుపాయములు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికి పోలీసువారు నిరాకరించుటలో వారికి మానవత్వం లేక ప్రజలను భయపెట్టే ఉద్దేశముగా ఉన్నట్లు కనుపించుచున్నది

ఇదివరలో కూడా కర్ఫ్యూ పెట్టినపుడు డాక్టర్లకు పాస్‌లు ఇవ్వవలసినదిగా కలెక్టర్‌కు, ఎస్. పి.వి అడుగగా వారు నిరాకరించారు. ప్రపంచంలో ఏ దేశములో కూడా ఇట్టి క్రూరచర్యలు చేయరని నా ఉద్దేశ్యము. ఇప్పుడు కూడా చెప్పలు తగిలిన విద్యార్థులనుచూచి ట్రీట్‌మెంట్ చేస్తామని కోరగా ఎడిషనల్ ఎస్. పి. డి. ఎస్. పి. గారు నిరాకరించుటలో వారికి ఏ మాత్రము దయా, దాక్షిణ్యము వున్నట్లు కనిపించక ప్రజలను చంపుటయే వారికి ముఖ్య ఉద్దేశ్యమని ప్రజలందరు తలంచుచున్నారు. గవర్నమెంటు ఆస్పత్రిలో సూపరింటెండెంటుగారు వలంటీరు సర్వీస్ చేయుటకు నడ్పులు ఈ రోజున గాయపడిన వారికి ట్రీట్‌మెంటుచేయుటకు డ్యూటీలో వున్నారు. ఇట్టి పరిస్థితిలో పి. ఆర్. పి. డాక్టరును పిలుచుటలో వారి అంతర్యమేమిటో ప్రజలకు తెలియకున్నది."

మార్చి 15 నాటికి గోధుమ టోకు వ్యాపారం స్వాధీనం

పనాజీలో కేంద్ర మంత్రి శ్రీ షిండే వెల్లడి

పనాజీ, ఫిబ్రవరి 18—ఈ ఏడాది మార్చి 15 వ తేదీనాటికి గోధుమ టోకు వ్యాపారాన్ని జాతీయం చేయనున్నట్టు కేంద్ర వ్యవసాయ శాఖ సేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే విన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ నిర్ణయాన్ని అమలుపరచడానికి కార్యక్రమం రూపొందించే నిమిత్తం ఈ నెల ఆఖరులో ముఖ్యమంత్రులు, రాష్ట్ర ఆహార శాఖ మంత్రులు సమావేశం జరుగుతుందని అయన చెప్పారు.

ఇక్కడకు 45 కిలో మీటర్ల దూరంలో గల పులిఖేమ్ వద్ద సహకార చక్కెర ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసిన అనంతరం పత్రికలవారితో శ్రీ షిండ్ మాట్లాడుతూ, ఆహార ధాన్యాల పరపరా భారత ఆహార సంస్థ రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాశాఖలు, సహకార సంఘాల ద్వారా జరుగుతుందని చెప్పారు.

(1వ పేజీ తరువాయి)

చేరడం దృష్ట్యాను, ప్రజల సమష్టి సంక్షేమం దృష్ట్యాను, ప్రజల అమూల్య త్యాగాల దృష్ట్యాను, ఇక ప్రజాప్రతినిధులుగా తాము త్యాగాలకు సిద్ధం కావాలనే అభిప్రాయాన్ని శ్రీ వసంత నాగేశ్వరరావు (శ్రీశైలం) ఎన్. జి. ఓ. ల సభలో వ్యక్తపరచారు.

వ్యక్తిగతంగా తాను శాసనసభ్యత్వానికి రాజీనామా ఇవ్వగలనని అయన అన్నారు.

కాంగ్రెసు శాసనసభ్యుల సదస్సు తరువాతి అవసరమైతే శాసనసభ్యత్వాలకు రాజీనామాలు చేయడంద్వారా "మిలి జనరల్ ఎన్నికలు" తీసుకొచ్చి, ప్రజాభిప్రాయాన్ని కేంద్రం గుర్తించే విధంగా చేయవచ్చునని, అప్పుడు ప్రజల సాధారణ జీవితానికి భంగం వుండదని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతినదని రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ త్రివిక్రమరెడ్డి కూడా అందరితో కలసి శాసనసభ్యత్వానికి రాజీనామా యివ్వడానికి సంసిద్ధతను వ్యక్తపరచారు. "కాకాని ఘాట్" (విజయవాడ) వద్ద శాసనసభ్యులు సమావేశము రాజీనామా నిర్ణయం గైకొనాలని శ్రీ త్రివిక్రమరావులు ఇటీవల విజయవాడసభలో అభిప్రాయం వ్యక్తపరచారు. "కాకాని ఘాట్‌ను" అందుకు వేదికగా ఎన్నికచేయడం సముచితం కాగలదని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్ది చారిత్రక నిర్ణయాలు తీసుకొనేందుకు కృష్ణానదీతీరంలోని కాకాని ఘాట్ వద్ద గైకొనేందుకు ఆత్మత్యాగం చేసిన శ్రీ కాకానికి సముచిత నివాళి కాగలదని రాజకీయవర్గాల వారు భావిస్తున్నారు. ఇదే దృష్టితోనే పార్లమెంటు సభ్యులు అక్కడే తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

కాంగ్రెసు శాసనసభ్యుల సదస్సుకు హైదరాబాద్‌లో పుంటున్న 40, 50 మంది కూడా హాజరుకావచ్చునని తెలుస్తున్నది.

ఆదే సదస్సులో పార్లమెంటుముందు పికెటింగ్‌ను గురించి కూడా చర్చించవచ్చు.

ఆవేశంతోపాటు పిజ్ఞత కూడా కావాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చేసిన వ్యాఖ్యాను కూడా రాజకీయ వర్గాలవారు ప్రస్తావిస్తున్నారు. నాలుగు నెలలుగా పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా స్తంభింపచేసి, ఏ ప్రజాస్వామ్య దేశచరిత్రలోను మున్నెన్నడు జరగని ఆందోళనను జరిపారని, ఇక ఇప్పుడు విజ్ఞతను ప్రదర్శించి ఈ సమస్యను రాజకీయపరంగా, రాజ్యాంగపరంగా పరిష్కరించడానికి దాదర్యతల నాయకులు కృషిచేయవలసిన తరుణం ఆసన్నమయిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

రౌండ్ టేబుల్ సమావేశం

కాంగ్రెసు శాసనసభ్యుల సదస్సు తరువాత ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న రాష్ట్రస్థాయిలోని అన్నివర్గాల ప్రతినిధుల తోను "రౌండ్ టేబుల్" సమావేశాన్ని ఆంధ్రలోనే ఏర్పాటు చేసి ఆ సమావేశం నిర్ణయాల ప్రాతిపదికపై ఢిల్లీలో సంప్రతింపులు జరపాలని, అదే విధంగా ఆందోళన క్రమశిక్షణతో, క్రమబద్ధంగా పౌర జీవితం యథాతథం కాని రీతిలో కొనసాగించాలనే అభిప్రాయం కొందరు మేధావులు వ్యక్తపరచారు.

రౌండ్ టేబుల్ సమావేశానికి "ఆంధ్ర సేన" నాయకులు సుముఖంగా వున్నారు. ఎన్. జి. ఓ.ల పైబరి ఇంకా తెలియడం లేదు. ఇట్టి సమావేశానికి వారుకూడా సుముఖతను వ్యక్తపరచవచ్చు.

కామవరపుకోటలో బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ తెన్నేటి ఉపన్యస్తున్న చిత్రం
శ్రీ వసల సూర్యచంద్రరావు, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ ఎన్. కె. వి. కృష్ణావతారం, డాక్టర్ ఆర్. ఎస్. మూర్తి, డాక్టర్ తానంకి వెంకటరత్నం

24 వ ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— వచ్చే రాబోయే పంటల కాలంనుంచి గోధుమ టోకు వ్యాపారం స్వాధీనానికి సంబంధించిన కార్యక్రమం అరాడు చేయడానికి ఈ నెల 24 న రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

మొన్న ఇక్కడ జరిగిన కేంద్ర మంత్రి వర్గం రాజకీయ వ్యవహారాలు, ఆర్థిక విధానం కమిటీల సంయుక్త సమావేశంలో ఆహార పరపరా ఏర్పాట్లు, పరిస్థితి జరిఫ్ ఎండల కాలంలో జరిగిన ధాన్యం సేకరణద్వారా సాధించిన అభివృద్ధిని గోధుమల టోకు వ్యాపారం స్వాధీనానికి తీసుకున్న నిర్ణయం మొదలైన అంశాలను సమీక్షించింది.

సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తన ఆలోచనలతో రాష్ట్ర పంటల పైర్లపై బాగోగులగురించి చర్చించి రాబోయే పంటల కాలంలో వేసిన పైర్ల పరిస్థితి ప్రోత్సాహకరంగా వుండగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈ సంవత్సరం జరిఫ్ ఎండల పైర్లు కొంత దెబ్బతిన్నప్పటికి వీటివల్ల 10.4 కోట్ల టన్నుల పేరకు ఆహార ధాన్యాలు అందే అవకాశం వున్నదన్నారు.

ధాన్యం సేకరణ గురించి కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రస్తావించి మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ధాన్యంసేకరణ కార్యక్రమం కుంటుపడ్డదని ఇప్పుడు అని ధాన్యం సేకరణను నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేయడానికి కృషిచేస్తున్నాయన్నారు. క్రిందటి నెలలో జరిఫ్ ఎండల ధాన్యంసేకరణకు నిర్దేశించిన 4.6 కోట్ల టన్నుల లక్ష్యంలో 1.7 కోట్ల టన్నుల పేరకు ధాన్యాన్ని సేకరించినట్టు అయన పేర్కొంటూ ధాన్యం సేకరణ పరిస్థితి ఇదివరకటికన్న ఇప్పుడు మెరుగుపడిందని అన్నారు.

ఆంధ్ర నుంచి సి. ఆర్. పి. మిలిటరీ త్వరలో తొలగింపు

కర్నూలు సభలో ఎన్.జి.ఓ.ల నాయకుని వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 18— ఈ నెల 16 వ తేదీ సాయంత్రం ఇక్కడ బస్‌స్టాండ్ వద్ద ఏర్పాటైన బహిరంగ సభలో నలుగురు డి. ఎం. కె. నాయకులు ప్రసంగిస్తారని కర్నూలు కార్యాచరణ సమితి తరపున జరిపిన ప్రచారం ప్రతి ఒక్కరిని ఆకర్షించింది.

ఈ ప్రచారాన్ని పురస్కరించుకొని పట్టణ పౌరులతోపాటు ఎరిసర గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో సభాస్థలికి చేరుకోవడం జరిగింది. ఈ సభకోసం పెద్దఎత్తున ఏర్పాట్లు జరిగాయి. డి.ఎం.కె. నాయకుల ఉపన్యాసాలు వినడానికి పట్టణంలోని దుకాణాల యజమానులు దుకాణాలను మూసివేసి తమ సిబ్బందితో సహా బస్‌స్టాండ్ వద్దకు వచ్చి కూర్చున్నారు. సభ ప్రారంభమయ్యే సమయంలో కార్యాచరణ సమితి కార్యదర్శి సభలో చేసిన ఒక ప్రకటనలో డి.ఎం.కె. నాయకులు అవివార్య కారణాలవల్ల కర్నూలు రాలేకపోయారని తెలియచేశారు.

తర్వాత అయన, శాసనసభ్యుడు శ్రీ కె.ఇ. మాదన్నను సభకు అధ్యక్షత వహించవలసిందని కోరారు.

తర్వాత ఆ సభలో 15 మంది వక్తలు ప్రసంగించారు.

సభలో మొదట శ్రీ మల్లికార్జునశాస్త్రి (జనసంఘ్) మాట్లాడుతూ మాజీ మంత్రులు కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో సంప్రతింపుల నిమిత్తం తరచూ ఢిల్లీ యాత్రలు జరపడం ఎట్లు సమర్థన తెలిపారు. శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటనను అందించడానికి ఎందుకు వెనుకాడుతున్నారో బోధపడడంలేదని శ్రీ శాస్త్రి అన్నారు. కార్యాచరణ సమితి కాంగ్రెస్ పార్టీకి స్వతంత్రమైనదికాదని అది అన్ని పార్టీలను చెందినది అని అన్నారు.

తర్వాతి కర్నూలు జిల్లా ఎస్. జి. ఓ.ల సంఘ అధ్యక్షుడు శ్రీ రాజారెడ్డి ప్రసంగిస్తూ ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన నాయకులో ఒకరి ద్వారా పి. ఆర్. పి.వి. మిలిటరీని తొలగించడం జరుగుతుందన్న సమాచారం అందినదని ఇది సంతోషించదగిన వార్త అన్నారు.

కడచిన 17 సంవత్సరాలలో సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఒక అంగుళం మేరకు అయినా అభివృద్ధిని సాధించలేదన్నారు. ఇరుప్రాంతాల ప్రజలు సోదరులుగా విడిపోవాలని కోరుకుంటున్నారని వారి కోర్కెను ప్రభుత్వం ఇకనైనా మన్నించడం అవసరం అని శ్రీ రాజారెడ్డి చెప్పారు.

సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర ప్రజలకు జరిగిన అన్యాయాలను, వారు పడ్డ బాధలను ఎదుర్కొన్న సమస్యలు ఇన్నిటిని అయన ప్రస్తావించి వీటి దృష్ట్యా ఆంధ్రులు ఎవరు ఉమ్మడి రాష్ట్రంలో వుండాలని కోరుకోవడం లేదని, వారు ప్రత్యేక రాష్ట్రం కోరుతున్నారని వారి కనీస కోర్కెను వెంటనే మన్నించి రాష్ట్ర విభజనకు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రసేన జిల్లా శాఖ కన్వీనర్ శ్రీ భాస్కరరెడ్డి, శ్రీ మార్కండేయశర్మపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య శ్రీ వి. ఎస్. శాస్త్రి (నందికొట్కూరు) శ్రీయుతులు సిహెచ్. రామచంద్రయ్య, ఉమామహేశ్వరరావు, శ్యాదిఖసాద్, జయసంహం, అయ్యపురెడ్డి, హుసేనప్ప, సత్యనారాయణకూడా ఉపన్యసించారు.

సభకుముందు పెద్ద ఊరేగింపు జరిగింది

పూర్వ గోదావరి జిల్లా ఆంధ్రసేన కన్వీనర్ హెచ్చరిక

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 18—ఆంధ్రసేన రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు శ్రీ పి. సూర్యభాస్కరరావును అరెస్టు చేయడాన్ని తూర్పు గోదావరి జిల్లా ఆంధ్ర సేన తీవ్రంగా కన్వీనర్ శ్రీ వై. సుబ్బారావు ఒక ప్రకటనలో ఖండించారు. ఎలాంటిదైనా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న నాయకులను అరెస్టు చేయడం మళ్ళింపడడానికి మాత్రమే ఉపయోగపడుతుందని అయన అన్నారు.

ఉద్యమం ప్రశాంతంగా సాగాలని ప్రభుత్వం భావిస్తే ముందు అరెస్టయిన నాయకులను విడుదల చేయాలని, లేనిపక్షంలో అన్ని నాయాలలో ఎదుర్కొన్నా ఉద్యమాన్ని హింసా మార్గంపైపు జేస్తామని అయన హెచ్చరించారు.

ప్రత్యేకాంధ్ర సమస్యపై కొత్తగా ఎన్నికలు

ప్రస్తుత అసెంబ్లీని రద్దుచేయాలని కర్నూలు మేధావుల సభలో తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 18— ప్రస్తుత ఆంధ్ర అసెంబ్లీని రద్దుచేసి, రాష్ట్ర విభజన సమస్యపై కొత్తగా ఎన్నికలు జరపాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేస్తూ నేడిక్కడ జరిగిన మేధావుల సభలో ఒక తీర్మానం చేశారు.

ఈ సభకు శ్రీ కాటం రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రధాని కొత్తగా ఎన్నికలు జరపడానికి ఇష్టపడకపోతే ప్రస్తుత అసెంబ్లీ సభ్యులు మూకుమ్మడిగా రాజీనామాలుచేసి, తిరిగి ఎన్నికలు జరపక తప్పని పరిస్థితి కల్పించాలని తీర్మానంలో సూచించారు. దీనికోసం మేధావులు తమ దృష్టిని ప్రజలపై మళ్ళించాలని పేర్కొన్నారు.

న్యాయవాది శ్రీ పి. కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుత స్థితిలో రాష్ట్ర విభజన తప్ప మార్గాంతరం లేదని అన్నారు. మూడు నెలలుగా అందోళన కొనసాగుతున్నా, పరిష్కారానికి ప్రయత్నం జరగనందుకు విచారం వెలిబుచ్చారు.

ప్రస్తుత ఉద్యమానికి నాయకత్వం వహించాలని మార్టిన్ లూథర్ మేధావులకు విజ్ఞప్తిచేశారు.

ఉద్యమంలో పున్నవారు ఏదేశాలను విస్మరించి. సమైక్యతతో ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషిచేయాలని జిల్లా సాంస్కృతిక సంఘం అధ్యక్షులు శ్రీ సిదేష్ విజ్ఞప్తి చేశారు.

ఉద్యమంలో అందరు చేరాలని న్యాయవాది, పట్టణ కార్యావరణ సంఘం కార్యదర్శి శ్రీ కె. వి. చలపతి విజ్ఞప్తిచేశారు. మొదట సమ్మెలో చేరకుండా, అందోళన కారులు పికెటింగ్ జరిపిన తరువాత సమ్మెలో చేరిన గెజిటెడ్ అధికారులు కలెక్టర్ వద్దకు వెళ్ళి తమను సమ్మెలో చేరవలసిందిగా దౌర్జన్యంచేశారని ఫిర్యాదు చేయడం విచారకరమని అయన అన్నారు.

ఉద్యమంలో పాల్గొంటున్న అన్ని పార్టీలవారు సమన్వయంగా ఎలిచేయాలని శ్రీ మల్లి భార్జున్‌శాస్త్రి సూచించారు.

ఉద్యమంలో రాజకీయ పార్టీలు చేరిన తరువాత తమ తమ పార్టీల ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారని రాష్ట్ర ఎన్. జి. ఓ.ల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ రాజారెడ్డి విమర్శించారు.

మహిళా కళాశాల లెక్చరర్ కుమారి కె. డానకి, శ్రీ కె. వెంకటస్వామి, శ్రీ వి. ఆర్. బుద్ధికవి కూడా ప్రసంగించారు. శ్రీ పి. రామయ్య వందనసమర్పణ చేశారు.

మహిళా కళాశాల విద్యార్థినుల రిలే నిరాహారదీక్షలు

కర్నూలు మహిళా కళాశాల విద్యార్థినులు శిబిరం ఏర్పాటుచేసుకుని రిలే నిరాహార దీక్షలు జరుపుతున్నారు. వీరిలో ఎం. సువర్ణ, కుమారి వయలెట్, నీలవేణి, దేవ కృపావతి, సులోచన, ఫ్లారెన్స్, విరజ్ఞ, సవిత, డుక్కిణీదేవి, కుసుమకుమారి శారద, కళావతి, వసజ, వంద్రి, తులసి, పద్మావతి ప్రభృతులు వున్నారు.

రిలే నిరాహార దీక్షల శిబిరానికి శ్రీ కె. వి. చలపతిరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి ఎస్. వెంకట సుబ్బమ్మ, రామాసుబ్బమ్మ, రాజరత్నమ్మ, కె. రామకృష్ణారావు శిబిరం సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం తమ ఎట్టి త్యాగాలయినా సిద్ధంగా వున్నారని సువర్ణ హెచ్చరించారు.

సహాయ నిరాకరణ ఉద్యమ ప్రచారం

ప్రకాశం జిల్లా వైద్య విద్యార్థి సంఘం కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, ఫిబ్రవరి 18— ప్రకాశం జిల్లా ఒంగోలు తాలూకాలోని 100 గ్రామాలలో గత 25 రోజులుగా వైద్య విద్యార్థి సంఘంవారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమాన్ని గురించి, ఎన్నుల బహిష్కరణనుంచి ప్రచారంచేశారని వైద్య విద్యార్థి సంఘం అధ్యక్షులు ఎస్. రాఘవరావు, ఎదాన కార్యదర్శి ఎస్. క్రిష్ణారావు, కోశాధికారి ఎ పి. యస్. జె. అర్. మోహనరావులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

వీరి ఆధ్వర్యాన ఈ నెల అయిదవ తేదీన చంద్రపాడు గ్రామంలో ఒక బహిరంగ సభ జరిగింది.

ఎనిమిదవ తేదీ ముద్దరాలపాడులో జరిగిన బహిరంగ సభలో డాక్టర్ బి పి. ఎల్. నారాయణ, శ్రీ రాజగోపాలరెడ్డి, శాసన సభ్యులు, వైద్య విద్యార్థి నాయకులు శ్రీ నల్లూరి రాఘవరావు ప్రసంగించారు.

వైద్య విద్యార్థి సంఘం

ప్రకాశం జిల్లా వైద్య విద్యార్థి సంఘం సమావేశం ఈ నెల 20వ తేదీన ఒంగోలు "లార్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో ఉదయం ఎది గంటలకు ప్రారంభించబడుతుందని వైద్య విద్యార్థి సంఘ అధ్యక్షులు నల్లూరి రాఘవరావు తెలియజేస్తున్నారు. జిల్లాలోగల వైద్య విద్యార్థులంతా ఈసభకు హాజరుకావలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నారు.

రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణకు సంస్థా కాంగ్రెసు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— దేశం ఎదుర్కొంటున్న కీలకమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా సోమవారంనాడు పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసే ప్రసంగాన్ని బహిష్కరించడానికి పాత కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేడు నిశ్చయించింది

దేశంలోగల ఉన్నతమైన, గౌరవనీయమైన రాష్ట్రపతిని అగౌరవపర్చడానికి నిర్ణయం గైకొనలేదని స్పష్టంచేసింది.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని, అలవాటుగా చేస్తున్న అన్యాయాన్ని ప్రత్యేకమైన పార్లమెంటుకు, దాని ద్వారా మొత్తం దేశం దృష్టికి తీసుకొనిరావడంకంటే తమకు వేరొక మార్గం లేకపోయినదని పేర్కొన్నది.

తొలుత పార్టీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ప్రతిపాదించిన అయిదు అంశాల పథకం విజయవంతమైనంటే ప్రతిపక్ష కాంగ్రెసు సంతోషించి వుండేదని శ్రీ సాదిక్ అలి అన్నారు.

అయితే, ఈ సమస్యను ప్రభుత్వం నిర్వహించిన తీరు పరిస్థితిని క్షీణింపజేసిందని, మహోద్రిక్త పరిస్థితిని తెచ్చిపెట్టినదనికూడా అయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి చేసే ప్రసంగాన్ని బహిష్కరించడానికి ధరల పెరుగుదల దుర్భిక్ష ప్రాంతాలకు సహాయం, మధ్యవిషేధం మున్నగు అంశాలను కారణాలుగా పేర్కొన్నది.

పార్లమెంటరీ పార్టీ సమావేశానికి శ్రీ మురార్జీ దేశాయ్ లేనందువల్ల మహావీర్ త్యాగి అధ్యక్షత వహించారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలి ఈ సమావేశానికి హాజరైనారు.

ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు నిర్ణయాన్ని లోకసభలో పార్టీ నాయకుడు శ్రీ ఎన్. ఎస్. మిశ్రా ప్రకటిస్తారు.

క్రిందటి సెప్టెంబర్‌నుంచి పోలీసు కస్టడీలో వున్న కాంగ్రెసు ఎం. ఎల్. ఎ డాక్టరు దత్తా సమంత్‌తోసహా మొత్తం 43 మందిని బెయిల్ మీద విడుదల చేయాలని షేజస్ట్రేట్ ఉత్తరువుచేసినట్టు బొంబాయి వార్త.

మంగళగిరిలో బాంబు ప్రేలుడు

(1 వ పేజీ తరువాయి)

రిపాయనాలు పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

శ్రీ జూపూడి అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 18— శాసన మండలి సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణతో సహా ముగ్గురు రాష్ట్ర జనసంఘ్ నాయకులను, మంగళగిరిలో గత 15వ తేదీన జరిగిన నాటుబాంబు ప్రేలుడు సందర్భంగా అరెస్టుచేశారు.

గుంటూరుజిల్లా జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ కె రాఘవరావును, శ్రీ యజ్ఞనారాయణను పోలీసులు నేటి తెల్లవారుఝామున అరెస్టుచేశారు శ్రీ ఎస్. కె. వి. ఎస్. శర్మను విన్న అరెస్టు చేశారు.

ఆ బాంబు ప్రేలుడువల్ల చనిపోయిన శ్రీ దాబూరావును బాంబులు తయారుచేయడానికి నియమించినట్టు పోలీసులు తెలియజేశారు.

జూపూడి ప్రభృతుల అరెస్టుపట్ల నిరసన

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రభృతుల అరెస్టును ఖండిస్తూ న్యాయవాదులు వేదాంతం కృష్ణమూర్తి, చైతన్యమూర్తి ఒక ప్రకటన చేశారు.

అంధ్రోద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్న జనసంఘ్‌ను బలహీనపరచడానికి దాడులు చేస్తున్నారని ప్రజలలో వ్యతిరేకభావం పెంపొందించడానికి ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

శ్రీ కొమరగిరి నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 18— ఆంధ్ర కార్యావరణ సమితి కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ఇలా ప్రకటిస్తున్నారు.

"ఈ మధ్యనే హైకోర్టుచే విడుదలచేయబడిన ఆంధ్ర కేంద్ర కార్యావరణ సమితి అధ్యక్షులు, జనసంఘ నాయకులైన శ్రీ జూపూడియజ్ఞనారాయణమూర్తిగారి అరెస్టు చేయడం శోచనీయం, ఆంధ్రోద్యమాన్ని అప్రతిష్ఠపాలు చేయడానికి ప్రయత్నం ఏవగిట్టుకొని

"ఒత్తిడికి లోబడి పదవికి రాజీనామా ఇచ్చేది లేదు"

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రధాని స్పష్టీకరణ

దేశం క్లిష్టపరిస్థితిలో వుండగా ప్రతిపక్షాలు విధ్వంసకర పాత్ర వహిస్తున్నట్టు ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

ఆంధ్రలో దౌర్జన్యపూరితమైన ఆందోళనకు స్వస్తిచెప్పి, ప్రశాంత వాతావరణం నెలకొనేవరకు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై ఎట్టి నిర్ణయం గైకొనబోమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు స్పష్టంచేశారు.

బడ్జెట్ సమావేశం పందర్భంలో నేటి రాత్రి ఇక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రలో పరిస్థితి గురించి ప్రత్యేకంగా వేరుపెట్టి ప్రస్తావించలేదు. కాని కోట్లాది ప్రజలకు సంబంధించిన సమస్యపై నిర్ణయాలను వీధులలో చేయజాలమని స్పష్టం చేశారు.

పార్లమెంటరీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ అలా అన్నారు.

నిన్న అలహాబాద్‌లో జరిగిన సభలో ప్రతిపక్షపార్టీలు ఏర్పాటుచేసిన ప్రదర్శనలను విమర్శిస్తూ "అటువంటి ప్రదర్శనలు ఎన్ని జరిగినా నేను అధికారంలోనే వుంటాను" అని అన్నారు.

రాజీనామావల్ల ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారమైతే అధికారంనుంచి వైదొలగ గలనంటూ అలహాబాద్‌లో ఆమె చేసిన ప్రకటన కొంత ఊహాగానాలకు తావు ఇచ్చింది.

"నా లక్ష్యం సాధించిన తరువాతనే వైదొలగుతాను" అని ఆమె అన్నారు.

ఆమె చేసిన వ్యాఖ్య గురించి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రస్తావిస్తూ, సత్యం లా ఆ వ్యాఖ్యవల్ల అందోళన చెందుతున్నట్టు తెలియజేశారు.

దేశంలోని ప్రస్తుత పరిస్థితి, విదేశాలవల్ల వాటిల్లుతున్న పరిస్థితుల దృష్ట్యా రాజీనామా, నైతిక పరిణామాలను తట్టుకొనడానికి సిద్ధంగా వుండాలని, అప్రమత్తంగా వుండాలని ప్రధాని ఇందిర నేడు దేశ ప్రజలను హెచ్చరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ అన్ని స్థాయిలలో సమైక్యత, పార్టీ నాయకులు, కార్మిక వర్గాలలో సమైక్యత అవసరమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

నిన్న అలహాబాద్‌లో జరిగిన సభలో అల్లర్ల గురించి ప్రస్తావిస్తూ 'సణించాలి' అంటూ వినాదాలు చేసినవారు కొన్ని సన్నివేశాలే సెవంతో నల్లజెండాల ప్రదర్శనలు అ వినాదాలు చేశారని ప్రధాని పేర్కొన్నారు.

ఆమె తీవ్రమైన స్వరంతో "అటువంటి ప్రదర్శనలు జరిగినా కూడా నేను దేశానికి నాయకత్వం వహిస్తూనే వుంటాను" అని అయిన స్పష్టంచేశారు.

ప్రధాన మంత్రిని అన్ని రంగాలలో ప్రతిఘటించడానికి జనసంఘం గైకొన్న నిర్ణయం గురించి ప్రస్తావిస్తూ. మీకు తెలుసు నేను ఎల్లప్పుడునుప్రతిఘటనకే కోరతాను. ప్రతిఘటన వున్నపుడే నాలో శక్తి ఉత్కృష్టత బయటపడుతుంది" అని ఆమె ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ పేరు చెప్పకుండా కొన్ని రాష్ట్రాలలో ఇటీవల చెలరేగిన హింసాకాండ గురించి మాట్లాడారు.

ఈ హింసాకాండలో రాజకీయ పార్టీలలో ఏ ఒక్కటి బండింపకపోవడంవల్ల ప్రధాన మంత్రి ఆందోళన వెలిబుచ్చారు.

పార్లమెంటరీపార్టీ సమావేశానికి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన విభిన్న వాదులైన పార్లమెంటు సభ్యులలో చాలా తక్కువమంది హాజరైనారు.

పార్లమెంటులో ప్రతిపక్షాలతో కలసి కూర్చొనడానికి ఆ సభ్యులు ఇంతవరకు నిరాకరిస్తు విజ్ఞప్తి చేయకపోయినా. కొంది రోజులక్రితం వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటుచేసుకొని ప్రతిపక్షాలతో కూర్చొనడానికి నిర్ణయించుకొన్నారు.

ప్రధాని ఇందిర కర్తవ్యదీక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— అధికారానికి అంటిపెట్టుకొని వుండాలని కోరుకొనకపోయినా ఎటువంటి పరిస్థితికి లోబడి మాత్రం వైదొలగేదిలేదని ప్రధాని ఇందిర నేడు స్పష్టం చేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ "నా లక్ష్యం సాధించిన తరువాతనే వైదొలగుతాను" అని అన్నారు.

బందరులో 10 మంది ఆందోళనకారుల అరెస్టు

సమైక్యతావాది ఇంటిపై దాడిచేశారన్న ఆరోపణపై

బందరు, ఫిబ్రవరి 18— ఎన్. జి. ఓ. లు సమ్మెలకు, విద్యార్థులు తరగతులకు హాజరుకావలసిందని కోరుతూ కరపత్రం వేసిన వారిలో ఒకరైన స్థానిక న్యాయవాది ఇంటిపై కొంతమంది దాడిచేసిన సందర్భంలో ఎనిమిది మంది విద్యార్థులతో సహా పదిమందిని నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

ఆందోళనకారులు అంతకుముందు సమైక్యతావాది అని చెప్పే మాజి మునిసిపల్ కౌన్సిలర్ ఇంటిపై కూడా దాడిచేశారు.

అరెస్టు చేసినవారిపై పోలీసులు కేసు నమోదుచేశారు.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి మద్దతుగా స్టాల్ వద్దులు పెలవైనా పెట్టారని, పట్టణంలో నైనా పార్థనాలని కోరుతూ ఆంధ్ర ప్రజా పరిషత్తుకు చెందిన మహిళా వలంటీర్లు నిన్న ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రి ఎదుట పికెటింగ్ జరిపారు.

పట్టణంలో నున్న ప్రభుత్వ డాక్టర్లు నడుపుతున్న ఉచిత వైద్యశాలకు స్థానిక రోటరీ క్లబ్ తరపున 110 రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఆ ఆస్పత్రికి రోజూ వెయ్యి మంది రోగులు వస్తున్నారు.

'ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వ స్థాపన ప్రసక్తి తీసుకురావద్దు'

కాంగ్రెస్ నాయకులకు కృష్ణాజిల్లా న్యాయవాదుల సంఘ అధ్యక్షుని సూచన

బందరు, ఫిబ్రవరి 18— కృష్ణాజిల్లా న్యాయవాదుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మదుమూరి శేషగిరిరావు, బందరు మహిళా మండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎం. అన్నపూర్ణాదేవి ఈ నెల 13వ చేసిన ఒక సంయుక్త ప్రకటనలో, కొందరు కాంగ్రెసు నాయకులు బహిరంగ సభలలో ప్రసంగిస్తూ, రాబోయే ఆంధ్రరాష్ట్రంలో తమ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని చెబుతున్నట్టు పేర్కొని వారి ధోరణిని బహిరంగా విమర్శించారు. రాష్ట్రం ఏర్పాటుకాకుండానే వారు ఆ విధంగా మాట్లాడడంవల్ల ఆంధ్రోద్యమం పెక్కతోవ పట్టడానికి, అనవసరమైన వివాదాలు తలెత్తడానికి అస్కారమేర్పడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

కొత్తగా ఏర్పాటయ్యే ఆంధ్ర రాష్ట్రంలో ఏ పార్టీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలన్న దానికు ఇది సమయంకాదని. దీనికి ఇకనైనా స్వస్తిపెప్పి ఆంధ్ర రాష్ట్రంకోసం కొనసాగుతున్న సమైక్య ఆందోళన జయప్రదమయ్యేటట్టు చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, పార్టీ కార్యకర్తలకు శ్రీ శేషగిరిరావు విజ్ఞప్తులు చేశారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంకోసం కొనసాగుతున్న ప్రజాఉద్యమంలో ఆంధ్ర ప్రాంతంలోని అన్ని పార్టీలవారు పాల్గొంటున్నారని, విద్యార్థులు, మేధావులు పాల్గొని లక్ష్యసాధనకై నిర్విరామంగా కృషి చేస్తున్నారు. కొత్త రాష్ట్రంలో వారి అనుమతితోనే ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, ఆ విషయం గురించి ఇప్పుడే యోచించడం దివ్యంకాదని అన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటుఅయ్యే మంత్రివర్గం ఎ న్నియోఎంలో వుండాలి అన్న అంశంపై శ్రీ మదుమూరి శేషగిరిరావు, శ్రీమతి అన్నపూర్ణాదేవి తమ ప్రకటనలో కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు.

విజయవాడలో బహిరంగసభలో ప్రసంగిస్తున్న ఎం. ఎల్. ఎ. శ్రీ వసంత నాగేశ్వరరావు

"ప్రధాని పట్ల వ్యతిరేక భావంతో రాష్ట్రాన్ని విభజించాలనడం లేదు"

రాజీనామాకు సిద్ధమంటూ శ్రీమతి ఇందిర చేసిన ప్రకటనపై పదిమంది ఆంధ్రప్రదేశ్ ఎమ్.పి.ల వ్యాఖ్య

భోపాల్, ఫిబ్రవరి 17— తన రాజీనామావల్ల ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారమైతే అందుకు సిద్ధంగా వున్నట్టు నిన్న ప్రధాన మంత్రి చేసిన ప్రకటనపట్ల ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన పదిమంది ఎమ్. పి.లు "దిగ్భ్రాంతి"ని వ్యక్తం చేశారు.

ఈ పార్లమెంటు సభ్యులు ఢిల్లీ వెడుతున్నారు.

వారందరు సంతకాలు చేసిన సంయుక్త ప్రకటనను భోపాల్ రైల్వే స్టేషన్‌వద్ద పి. టి. ఐ కి అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు సహృదయంతో సోదరులవలె వేరుపడాలని కోరుకొంటున్నారు. వారి కోర్కె ప్రధాని ఇందిరకు వ్యక్తిగతంగా వ్యతిరేకమైనది కాదు.

శ్రీ కె. సూర్యనారాయణ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— వేర్పాటువాదులైన కాంగ్రెసుపార్లమెంటు సభ్యులు గాని, ఆంధ్రప్రాంతంలోని కాంగ్రెసువాదులు గాని శ్రీమతి ఇందిర నాయకత్వాన్ని, లేదా ఆమె విధానాలను ఎన్నడూ సవాలు చేయలేదని ఆంధ్ర ప్రాంతం పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

"ఎలితవర్గాలవారి ప్రలోభనాలు కల్పించే ప్రధాన మంత్రి విధానాలను ఆమె చేసే తీవ్రమైన సంస్కరణలను అమలుపర్చడానికి సిద్ధంగా వున్నాము" అని ఆయన స్పష్టంచేశారు.

రాజీనామాలవల్ల ఆంధ్ర సమస్య పరిష్కారమైతే అందుకు తాను సిద్ధంగానె వున్నానంటూ ప్రధాని ఇందిర చేసిన ప్రకటనపై ఆయన విచారం వ్యక్తంచేశారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలు స్నేహంగా విడిపోవాలని, ఆ విషయంలో ప్రధాన మంత్రిని ఒప్పించాలనుకొంటే అందుకు ఆటంకం వుండరాదని శ్రీ సూర్యనారాయణ అన్నారు.

శ్రీ బి. రంగారెడ్డి వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ పత్రికల సంఘం కార్యదర్శి శ్రీ బి. రంగారెడ్డి ఒక ప్రకటనచేస్తూ, ప్రధాన మంత్రి సూచించిన పద్ధతిని ఏ ఆంధ్రుడు కాదనడంలేదని పేర్కొన్నారు.

జంటనగరాల విద్యార్థి కార్యాచరణ సంఘం ప్రతినిధి శ్రీ యాదవ్ ఒక ప్రకటన చేస్తూ ఆమెనుంచి ప్రజలు కోరుకొనేది రాజీనామాకాదుగాని, రాష్ట్ర విభజన మాత్రమేనని పేర్కొన్నారు.

మాజీ మంత్రి శ్రీ డి. మునుస్వామి కర్నూలుజిల్లా ఎమ్మిగనూరులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, తానుగాని, తన సహచరులుగాని ప్రధాన మంత్రి విధానాలకు వ్యతిరేకం కాదని అన్నారు.

'ఉద్యమం విప్లవదశకు చేరుకున్నది'

పార్లమెంటుసభ్యుడు రాజగోపాలరావు వ్యాఖ్య

విశాఖపట్నం, ఫిబ్రవరి 17— ప్రత్యేకాంధ్ర ఉద్యమం విప్లవదశకు చేరుకున్నదని రాయలసీమ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి నేడిక్కడకు తిరిగివచ్చిన పార్లమెంటు సభ్యుడు శ్రీ బి రాజగోపాలరావు పేర్కొన్నారు.

శ్రీ రాజగోపాలరావు ఒక ప్రకటనచేస్తూ రాష్ట్ర విభజనను గురించి ప్రకటించడంలో ఇంక ఏమాత్రం జాప్యం చేయవలదని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని కోరుతున్నారని ప్రధానికి తెలియచేయడం, వాస్తవ పరిస్థితిని వివరించడం గవర్నర్ పలహాదూర్ శ్రీ శరీన్ ప్రథమ కర్తవ్యమని శ్రీ రాజగోపాలరావు పేర్కొన్నారు.

19వ తేదీన విజయవాడలో బహిరంగ సభ

జార్జి ఫెర్నాండెజ్, పిలుమోడీల ప్రసంగాలు

విజయవాడ, ఫిబ్రవరి 17— విజయవాడ పట్టణ కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో 19వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు పిడబ్ల్యు.డి. మైదానంలో పెద్ద బహిరంగ సభ జరుగుతుంది. ఆ సభలో అఖిలభారత సోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్, అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పిలూ మోడీ ప్రభృతులు ఉపన్యసిస్తారు. ఈ నాయకులిద్దరూ కార్యక్రమం ముందుగా ఏర్పాటు చేయడంవల్ల ఆ రోజున ఆంధ్ర బంద్ అయినప్పటికి బహిరంగసభ ఏర్పాటుచేయవలసి వచ్చింది. సభకు వచ్చే వాహనాలకు ఏ అభ్యంతరం వుండరాదని కోరుతున్నాము. హోటల్, రిక్షాలు యధావిధిగా వుండవలె

18వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మాంటిస్సోరి కళాశాలలో డిబేటింగ్ క్లబ్‌కు ఒక వినోదసమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఆ సమావేశంలో జరుగుతున్న ఉద్యమంగురించి. కార్యక్రమం గురించి వివరించడం జరుగుతుంది. ఈ సమావేశమునకు విజయవాడకొని ఎరిసర ప్రాంతాలలో వి క్లబ్బులు పాల్గొనవలసినదిగా ఉద్యమ కార్యాచరణ సమితి కోరుతున్నది. సమావేశం సరిగా నాలుగుగంటలకు ప్రారంభమౌతుంది.

19వ తేదీన హోటళ్ళ మూసివేత

ఆంధ్ర బంద్ సందర్భంగా

విజయవాడ, ఫిబ్రవరి 17— ఫిబ్రవరి 19వ తేదీన ఆంధ్ర బంద్‌ను పురస్కరించుకొని ఆ రోజున విజయవాడలో అన్ని కాఫీ, భోజన హోటళ్ళను మూసివేయడం జరుగుతుందని విజయవాడ హోటల్ యజమానుల సంఘం అధ్యక్షుడు నేడొక ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రసేన అధ్యక్షులు శ్రీ హర్షవర్ధన్ విడుదల

విజయవాడ, ఫిబ్రవరి 17— 13వ తేదీ ఉదయం పది గంటలకు ఆంధ్రసేన అధ్యక్షులు శ్రీ హర్షవర్ధన్‌ను పోలీసులు అరెస్టు చేసి 15వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు బెయిలుమీద విడుదల చేశారని కార్యదర్శి శ్రీ ఎ.వి.ఎల్. నరసింహారావు తెలియచేశారు.

13వ తేదీ రాత్రి, సనత్‌నగర్ టౌన్ పోలీసు స్టేషన్‌లోను, 14వ తేదీన మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళి లాక్‌అప్‌లో వుంచారని. ఆ రెండు రోజులు శ్రీ హర్షవర్ధన్‌కు భోజనం పెట్టలేదని తెలిపి. ఉద్యమంలో పాల్గొంటున్న వారిపట్ల పోలీసులు చూపుతున్న విరాసానికి అయిన విరసన తెలియచేశారు.

ఆంధ్రలో జార్జి ఫెర్నాండెజ్ పర్యటన కార్యక్రమం

విజయవాడ, ఫిబ్రవరి 17— సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు, కార్మిక నాయకుడు జార్జి ఫెర్నాండెజ్ ఈ దిగువ కార్యక్రమం ప్రకారం ఆంధ్రలో పర్యటిస్తారు.

19వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు విజయవాడ పత్రికా గోష్ఠి. సాయంత్రం నాలు గంటలకు ప్రభుత్వోద్యోగుల సమావేశం. 4.30 గంటలకు బార్ అసోసియేషన్, ఆరు గంటలకు విజయవాడలో బహిరంగ సభ. 8.00 గంటలకు గుంటూరు, 9.00 గంటలకు ఉయ్యూరు. పది గంటలకు తల్లపల్లి బహిరంగ సభలో ప్రసంగం.

విజయవాడ బస్సు స్టాండ్‌వద్ద లాఠీ ఛార్జీ

ఆంధ్ర మహాసభ కేంద్ర కార్యాచరణసమితి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 17— ఇవేళ ఆర్. టి. సి. బస్సులు కదలకుండా నిరోధించడానికి మహిళలు ప్రశాంతంగా పికెటింగ్ చేస్తు డగా బస్‌స్టాండ్‌వద్ద వున్నవారిని సి. ఆర్. పి. వాడు అమానుషంగా కొట్టారని ఆంధ్ర మహాసభ కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ టి. శివప్రసాదరావు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

కంట్రోల్‌రూమ్‌వద్ద తాను వుండగా సి ఆర్. పి. వాడు తనను కొడుతూ లాక్కొని వెళ్ళారని, తన వెనుకవున్న మహిళలపై కూడా వాడు లాఠీఛార్జీ చేశారని శ్రీ శివప్రసాదరావు ఆ ప్రకటనలో తెలియజేశారు.

ప్రధాని ప్రకటన : శ్రీ శివప్రసాదరావు విమర్శ

ఆంధ్రప్రదేశ్ సంక్షోభం పరిష్కారం కావడానికి అవసరమైతే తాను రాజీనామా చేయాలనని ప్రధాని ప్రకటన కేవలం బెదరింపు మాత్రమేనని ఆంధ్ర మహాసభ కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ టి. శివప్రసాదరావు ఒక ప్రకటనలో విమర్శించారు.

ముల్కీ సమస్యపై ఆంధ్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ సంక్షోభానికి కారణమైనదని ఇందిరా గాంధి ప్రభుత్వానికేసరి స్పష్టం చేసింది. ఇక ఇప్పుడు వేల్కొనవలసినది తెలంగాణా మిత్రులేనని ఆయన పేర్కొన్నారు.

ఉయ్యూరులో సి.ఆర్.పి. దౌర్జన్యాలు

ఉయ్యూరులో రిలే నిరాహార దీక్ష శిబిరంలో వున్న ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులపై నేటి ఉదయం సి ఆర్ పి. వాడు అనవసరంగా లాఠీఛార్జీ చేసి బస్సులో విజయవాడ స్టేషన్‌కు తీసుకొని వెళ్ళారని. ఉద్యమకారుల వల్ల అమానుషంగా వ్యవహరించారని ఉయ్యూరు సమితి ఐక్య కార్యాచరణ సమితి తరపున శ్రీ శివరావునున్నే నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర, తెలంగాణా అధ్యాపక సంఘాల సంయుక్త సమావేశం

సత్వర విభజనకై శ్రీ వై. రాజగోపాలరావు సూచన

విజయవాడ, ఫిబ్రవరి 17— తెలంగాణా అధ్యాపకులు, ఉపాధ్యాయులు రాష్ట్ర విభజనకై నానినున్న ఉద్యమంలో భాగంగా సమ్మెను జయప్రదం చేయాలనుకున్నందుకు ఆంధ్ర అధ్యాపక కార్యాచరణ సంఘ కార్యదర్శి, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీల అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం కార్యదర్శి శ్రీ యార్లగడ్డి రాజగోపాలరావు నేడొక ప్రకటనలో అభినందనలు తెలియచు.

ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా త్వరగా విభజన చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడికై తగిన ప్రయత్నాలు చేసే నిమిత్తం రెండు ప్రాంతాలలోని అధ్యాపక సంఘాల నాయకులు సమావేశమై పనులు జరపవలెనని సూచించారు.

తెలంగాణా ఉపాధ్యాయ సంఘాల సమ్మతిను చూపినమీదట అటువంటి సమావేశం ఏర్పాట్లు చూచుటకు బాధ్యత ఎహించగలనని శ్రీ రాజగోపాలరావు తెలియజేశారు విద్యాసంవత్సరం వృథాకాకు దా కాపాడుకోవడానికి సత్వర రాష్ట్ర విభజన మినహా మరేమార్గం లేదని పోరాడుతూ కేంద్ర ప్రభుత్వానికి, విద్యా మంత్రికి నచ్చచెప్పవలసిన బాధ్యత లో ఉపాధ్యాయులు ఎక్కువ పాత్ర వహించాలని శ్రీ రాజగోపాలరావు కోరారు.

విజయవాడ యువజన పరిషత్తు సాంస్కృతిక శాఖ

విజయవాడ విద్యార్థి యువజన పరిషత్తు వారు నేడు తమ సంస్థలో అనుబంధంగా సాంస్కృతికవిభాగాన్ని నెలకొల్పినట్టు కార్యదర్శి శ్రీ ఆర్ కె మూర్తి తెలియజేశారు

ఆంధ్రోద్యమంసందర్భంలో ఎక్కడైనా సాంస్కృతిక కార్యక్రమాలకు తమ సహాయాన్ని అందజేయగలమని కూడా వారు ప్రకటించారు.

మోటారు వాహనాల పన్నుల చెల్లింపుకు కృష్ణా కలెక్టర్ ఏర్పాట్లు

విజయవాడ, ఫిబ్రవరి 17— కృష్ణాజిల్లాలోని మోటారు వాహనాల యజమానులు తమ వాహనాల పన్నులను డిమాండ్ డ్రాఫ్టు రూపంలో అక్కడక్కడ పట్టణ పోలీసు స్టేషన్‌లో చెల్లించవచ్చు.

కృష్ణాజిల్లా కలెక్టర్ గతరాత్రి చేసిన ఒక పత్రికా ప్రకటనలో, ఆ డ్రాఫ్టులు సమాధా చేయడానికి, పన్ను చెల్లించినట్లు కాళ్ళాత్మిక రసీదులు ఇవ్వడానికి ప్రత్యేకంగా పోలీసు అధికారిని నియమించినట్టు తెలియజేశారు.

అయితే, కంట్రాక్టు ఇండ్లకు ఈ ఏర్పాటు వర్తించదని ఆ ప్రకటనలో వివరించారు.

"రాష్ట్ర విభజనే ప్రస్తుత సమస్యకు పరిష్కారం"

ఢిల్లీలో ఏర్పాటుచేసిన ఒక గోష్ఠిలో మెజారిటీ సభ్యుల భావన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— నేడిక్కడ జరిగిన అఖిలపక్ష చర్చలో పాల్గొన్న వారిలో ఎక్కువమంది ఆంధ్రప్రదేశ్ విభజనకు సముఖతను వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనలో చిక్కులను గురించి చర్చించడానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు శ్రీ పి. వెంకటసుబ్బయ్య, శ్రీ రామగోపాలరెడ్డి ఈచర్చను ఏర్పాటు చేశారు.

ఢిల్లీ యూనివర్శిటీ ఆర్థిక శాస్త్ర లెక్చరర్ డాక్టర్ జె డి. సేథి చర్చను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న సంఘటనల పట్ల దేశం నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నందుకు గర్హించారు.

ఆంధ్రప్రదేశ్ సత్వర ఆర్థికాభివృద్ధికి రాష్ట్రాన్ని విభజించాలని అయిన కోరారు.

శ్రీ ఎం. సంజీవరావు (ఎం. పి.) మాట్లాడుతూ. ప్రస్తుతం ఆంధ్రలో జరుగుతున్న ఆందోళన ప్రజాఉద్యమం అని ఈ సమస్య నిర్ణయించడానికి రిపరెండం జరపాలని కోరారు.

ఆంధ్ర సమస్యను పరిష్కరించకపోతే దేశం అంతటా ఇట్టి ఆందోళనలు జరగగలవని శ్రీకొమ్మా రెడ్డి సూర్యనారాయణ హెచ్చరించారు.

మాజీమంత్రి శ్రీ ఎం. ఆర్. కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రాంతం ప్రజలలో వైషమ్యాలు, ఏ రాజకీయపక్షాలు తమ వైఖరిని వివరించడానికి స్థాయికి చేరుకున్నవని అన్నారు.

ఈ ఆందోళన "రాజకీయ దురుద్దేశంతో"కూడినది కాబట్టి దీన్ని అరికట్టాలని ఆంధ్రకు చెందిన మరొక పార్లమెంటు సభ్యుడు శ్రీ నారాయణరావు పేర్కొన్నారు.

తెలంగాణా నాయకులు శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ ప్రస్తుత సమస్య రాజకీయ మైనదికాదని. 1956 పెద్దమనుషుల ఒప్పందం వలితంగా ఉత్పన్నమైన ఉద్యోగుల సమస్య అని చెప్పారు.

శాసన సభ్యత్వానికి రాజీనామా

శ్రీ వసంత నాగేశ్వరరావు సంసిద్ధత

శ్రీశైలం, ఫిబ్రవరి 18— ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం అవసరమైతే తాను శాసన సభ్యత్వానికి కూడా రాజీనామా యివ్వడానికి సిద్ధంగా వున్నానని శ్రీ వసంత నాగేశ్వరరావు మొన్న ఇక్కడ ఎస్. జి. ఓ. ల సభలో ప్రసంగిస్తూ తెలిపారు.

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టులోని ఎస్. జి. ఓ. లకు ఇంతవరకు ఎట్టి పనీ యిం రానందుకు శ్రీ వసంత నాగేశ్వరరావు విస్మయం ప్రకటించారు.

ప్రత్యేక రాష్ట్రం సాధనకోసం అవసరమైతే రాజ్యాంగ సంక్షోభం సృష్టించవలసి వుంటుందని ఆయన అన్నారు.

ప్రజలు ఎన్నో త్యాగాలు చేశారని, అవసరమైతే ఇంకా త్యాగాలు చేయడానికి వెనుకాడబోరని ఆయన అన్నారు.

నరసాపురంలో పదవులకు రాజీనామాలు

టీచర్ల నిరాహారదీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, ఫిబ్రవరి 18— ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం సందర్భంగా స్థానిక పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సమతం కోటివీరయ్య, సభ్యులు శ్రీమతి పాలంకి లక్ష్మీ తమ సభ్యత్వాలకు రాజీనామాఇచ్చారు.

స్థానిక స్టేట్ బ్యాంకు కోశాధికారి శ్రీ పెమ్మత్స సత్యనారాయణరాజు కూడా రాష్ట్ర ఉద్యమాన్ని బలపరుస్తూ తమ పదవికి రాజీనామాచేశారు.

టీచర్ల నిరాహారదీక్ష

మొగల్తూరు పంచాయితీ సమితికి చెందిన మచ్చిపురి, మొగల్తూరు, పేరుపాలెం, ముత్తాలపల్లి వెంకట్లు తాలూకా ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు. సుమారు వంద మంది మొన్న ఇక్కడి బస్సుస్టాండువద్ద వున్న శిబిరంలో సామూహిక నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమరావతిలో సామూహిక నిరాహారదీక్షలు

అమరావతి, ఫిబ్రవరి 17— ప్రత్యేక రాష్ట్ర సాధన సంయుక్త సంఘం అదేశం ప్రకారం ఈ నెల ఎదవతేదీన అమరావతిలో అన్నివర్గాల ప్రజలు సామూహిక నిరాహారదీక్షలో పాల్గొన్నారు. సాయంత్రం ఆరు గంటలకు సత్యాగ్రహులందరు ప్రత్యేక రాష్ట్ర సాధనకై ప్రతిజ్ఞ చేశారు. స్థానిక సమన్వయ సంఘంవారు ఈ కార్యక్రమం కోసం అమరేశ్వరాలయం ఎదుట పెద్ద శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

రావలకొల్ సర్పంచ్ శ్రీ వెంకట్రామరెడ్డి ఆదర్శం

జూనియర్ కళాశాల నిర్మాణానికి 50 వేలు విరాళం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18— ఈజిల్లాకు చెందిన మెదక్ సమితిలోని రావలకొల్ గ్రామ సర్పంచ్ శ్రీ సి. వెంకటరామరెడ్డి, మెదక్‌లో జూనియర్ కాలేజీ నిర్మాణార్థం 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

హైదరాబాద్‌లో ఆంధ్రుల ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18— ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ మొన్న రాత్రి జంటనగరాల ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సంఘం ఆధ్వర్యంలో ఒక ఊరేగింపు జరిగింది.

ప్రత్యేకరాష్ట్ర సాధనకోసం రేపు సుల్తాన్ బజారులోని క్లాక్‌టవర్ నుంచి మరొక ఊరేగింపు జరపడానికి ఈ సంఘం నిర్ణయించినట్టు నేడొక పత్రికాగోష్ఠిలో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వినుకొండ నాగరాజు తెలియజేశారు.

ఈ గోష్ఠిలో కోశాధికారి శ్రీ జి. గోపాల కృష్ణమూర్తి, కన్వీనర్ శ్రీ అడుసుమిల్లి సీతారామారావు కూడా పాల్గొన్నారు.

ఊరేగింపు తరువాత ప్రకాశం విగ్రహం వద్దబహిరంగసభ జరపడానికి కూడా ఏర్పాటు చేస్తున్నట్టువారు తెలిపారు. ఇందులో డాక్టర్లు, లాయర్లు హరిజనులు, కార్మికులు, కూలీలు యువజన, విద్యార్థి మహిళా సంఘాలవారు పాల్గొనవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

పిజయవాడ, ఉయ్యూరుల మధ్య ఆర్. టి. సి బస్సులు

బందరు, ఫిబ్రవరి 17—నాయుడు పాలేరు రక్షణతో ఉయ్యూరు, విజయవాడల మధ్య మూడు ఆర్. టి. సి బస్సులు నడపడం నేటి ఉదయంనుంచి ప్రారంభం అయింది.

ప్రత్యేకాంధ్ర ఉద్యమంవల్ల దాదాపు నెల రోజులపాటు బస్సులు రాకపోకలు నిలిచిపోయాయి.

ఎన్. జి. ఓ.లు, విద్యార్థులు పికెటింగ్ జరపడంవల్ల ఎట్టణాల్ బ్యాంకులు ఈ వారం పూర్తిగా ఎనిచేయలేదు.

గుడివాడనుంచి కొన్ని ప్రాంతాలకు ఆర్. టి. సి. బస్సులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఫిబ్రవరి 17— గుడివాడ డిపో నుంచి కొన్ని ప్రాంతాలకు ఆర్. టి. సి బస్సులను నడిపారు.

ప్రజల సౌకర్యార్థం బస్సులు నడపడానికి పట

పశ్చిమగోదావరి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల పునరాలోచన

ఏలూరు, ఫిబ్రవరి 18— పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ ఇటీవల జిల్లాలోని గెజిటెడ్ ఆఫీసర్లతో వారి నిరవధిక సమ్మెగురించి చర్చలు జరిపారు. ప్రశాంత పరిస్థితులను నెలకొల్పేందుకు కృషి చేయాలని, వ్యవసాయం, దుర్భిక్ష నివారణ వంటి అత్యవసర చర్యలకిమిత్తం డ్యూటీలకు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ చర్చలలో పెక్కుమంది గెజిటెడ్ అధికారులు నిరవధిక సమ్మెకు వ్యతిరేకత వ్యక్తపరచినట్టు తెలుస్తున్నది. ఉద్యమ కారులు అవలంబిస్తున్న హింసాయుత విధానాలనుకూడ వారు వ్యతిరేకించినట్టు తెలుస్తున్నది.

అత్యవసరమైన పనులు జరగకపోవడం వల్ల సామాన్యులెక్కడు ఇబ్బంది పడుతున్నట్టు వారు అంగీకరించారు.

డ్యూటీలకు తిరిగి హాజరవ్వాలన్న కలెక్టరు సూచనపట్ల వారు సుముఖులుగా వున్నప్పటికి, బహిరంగంగా డ్యూటీలో చేరితే తమకు భద్రత వుండదని భయపడుతున్నట్టు తెలుస్తున్నది.

పెక్కుమంది అధికారులు నిరవధిక సమ్మె చేసేందుకు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని తెలుస్తున్నది.

గెజిటెడ్ అధికారుల కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేయగలనని, వారికి పూర్తి రక్షణ కలుగచేయగలనని కలెక్టరు హామీ ఇచ్చారు.

ఐదులుగా వ్యవసాయం, దుర్భిక్ష నివారణవంటి అత్యవసర చర్యలకు తప్పక హాజరుకాగలమని గెజిటెడ్ అధికారులు హామీ ఇచ్చారు.

కొద్ది రోజులలో వాతావరణంలో మార్పు వస్తుందని, గెజిటెడ్ అధికారులు తమ పైఐవి పునరాలోచించగలరని ఆశిస్తుంటున్నారు.

జిల్లాలో 80 శాతం మోటారు వాహనాల పన్ను చెల్లింపు

వాహనాల పన్ను చెల్లించకుండా తిరుగుతున్న వారిపై పోలీసులు విపరీతంగా పెంచిన పరిశీలనలో జిల్లాలోని లారీలు, టాక్సీలు, ప్రైవేటు క్యారేజి బస్‌లలో 80 శాతం పన్నులు చెల్లించారని తెలుస్తున్నది.

తక్షణం మోటారు వాహనాల పన్ను చెల్లించి, పరిశీలన తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టరు యజమానులకు విజ్ఞప్తి చేశారు.

పన్నుసొమ్ము స్వీకరించేందుకు బ్యాంకులలో ఏర్పాట్లు చేశారు. "ఫిట్‌నెస్ సర్టిఫికెట్" ప్రైవేటు గారేజీలనుంచి తీసుకుని ఫీజు చెల్లించవలసిందిగా కలెక్టరు ఉత్తర్వు చేశారు. ఈ పద్ధతిని దాదాపు జిల్లాలోని వాహనాల యజమానులందరు అమలుపరిచారు.

అరెస్టయిన వ్యక్తులకు బెయిల్ మంజూరు

గ్రాండ్ ట్రంక్ రోడ్డుపై వాహనాలను ఆపుచేస్తున్నందుకు అరెస్టయిన 24 మందికి స్థానిక జుడీషియల్ మేజిస్ట్రేట్ బెయిల్ మంజూరు చేశారు.

దీక్షాకారిణులు ఏమలూలేక బాధపడుతున్నారు. వారు చాల ఆందోళన చెందుతున్నారు.

తెలంగాణా ఉపాధ్యాయుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18— తెలంగాణా ఉపాధ్యాయుల కార్యాచరణ సంఘం మార్చినెలారంభం తెలంగాణా టీచర్స్ ప్రాంభించిన నాటినుంచి జరుగుతున్నది. సమ్మె దాదాపు విజయవంతంగా సాగుతున్నట్టు వార్తలు అందుతున్నాయి.

ఈ నెల 22 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు విద్యుద్దీపాలలోని జిల్లా పరిషత్తు హైస్కూలులో జిల్లా అడ్‌హాక్ కమిటీ, ఉపాధ్యాయ కార్యకర్తల సంయుక్త సమావేశం జరుగుతుందని ఆంధ్ర టీచర్లు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. వి. శేషాచారి, ఎ. పి. నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. ఉమామహేశ్వరరావు తెలియజేశారు.

వర్తకులకు విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 18— ఆంధ్ర మహాసభ సెంట్రల్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వింజమూరి రాజగోపాలాచారి ఈ కింది విధంగా ప్రకటించారు:

"మహోజ్వలమైన ఆంధ్రోద్యమం గత 120 రోజులుగా ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిగా కొనసాగుతున్నది.

ఈ పరిస్థితిని అపరాగా తీసికొని నిత్యజీవితావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి, ప్రజలను కొందరు నానా యాతనలకు గురిచేస్తున్నారు. కొందరు అక్రమ లాభార్జనఎరుగలేని బ్లాక్ మార్కెటీర్లు ఉద్యమాన్ని దారితప్పించేసి ప్రత్యేకాంధ్రను సాధించుకొనున్న ఈతరుణంలో సామాన్య ప్రజల నైతిక స్థాయిని, నిత్యావసర వస్తువుల ధరలను పెంచడం ద్వారా దిగజార్చుచూనుకోవడం ఆంధ్రోద్యమానికి గొడ్డలి పెట్టు.

అక్రమంగా ధరలను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వక్రంలో అట్టివారిని ఉద్యమ ప్రతిఘాతకులుగా యెంచి, ప్రజా ఉద్యమం తగు చర్యలను గైకొనగలదు.

ఈ పరిస్థితిలో విద్యార్థి కార్యాచరణ సంఘం, ఆంధ్రసేన, ఆంధ్ర విద్యార్థి, స్వతంత్ర స్వయంసేవా దళాల బాధ్యత ఎంతైనా వున్నది.

ఉద్యమం పరాకాష్ఠ అందుకుంటున్న ఈ దశలో బ్లాకు మార్కెట్టుదార్లు సామాన్య ప్రజలపై నిరంకుశ అట్టహాసం చేయకుండా జాగ్రత్తపడవలసిన బాధ్యత వీరికి వున్నది."

"గుంటూరులో విచక్షణ రహితంగా లాఠీచార్జీలు"

విద్యార్థుల ఆరోపణలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 18— స్థానిక కళాశాల విద్యార్థి కార్యాచరణ సమితిసభ్యులు సర్వశ్రీ కళాధరరావు, వై. ముకుందరావు, ఎ. ప్రభాకరరావు ఒక సంయుక్త ప్రకటనలో "14 వ తేదీన శాంతియుతంగా పికెటింగ్ జరుపుతున్న విద్యార్థినులు, శ్రీలపట్ల హోంగార్డులు అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు.

కూరగాయల మార్కెట్టు వద్ద బస్సులు నడవకుండా రోడ్డుకు అడ్డంగా నిలుచొనివున్న విద్యార్థి శ్రీ వి. విద్యాసాగరేని ఎస్. ఐ. శ్రీ రాజా నిరర్థకంగా లాఠీతో కొట్టారు.

దెబ్బలుతిని లేవని శుక్రవారిని లేపి నెంబడించి లాఠీలతో కొట్టారు.

ఈ విధంగా పోలీసు ఆఫీసర్లు ప్రవర్తిస్తే వారు తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొవలసివస్తుంది" అని హెచ్చరించారు.

కార్యాచరణ సమితి

గుంటూరు విద్యార్థి కార్యాచరణ సమితి వారు ఈ కింది విధంగా ప్రకటిస్తున్నారు:

"గుంటూరు పబ్లిక్ లైబ్రరీలో అధికారులైన ఖరికి నిరవధికగా 12 వ తేదీన అరెస్టు చేసి, తప్పుడు కేసులు బనాయించి రిమాండులో పెట్టి గుంటూరు కళాశాల విద్యార్థి, కార్యాచరణ సంఘం కన్వీనరు చంద్రశేఖరరెడ్డి, అదే సంఘం సభ్యులు 14 వ తేదీన ఆర్. టి. సి. బస్సు స్టాండ్ వద్ద పికెటింగ్ జరుపుతుండగా పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆచార్య రామయ్య నిరర్థకంగా లాఠీచార్జి జరిపారు.

అరెస్టుచేసి కేసు బనాయించి జైలులో నిర్బంధించిన పర్వ శ్రీ శివరామకృష్ణ ప్రసాద్, బి. ఎల్. ప్రసాద్, పి. వెంకటేశ్వర్లు, డి. ఆనందకుమార్‌లను జైలులో మామూలుకంటే కఠినతరమైన పరిస్థితులు కలిగించవలసిన పౌరహక్కులను అమలుజరపలేదు.

ఈ కొనసాగిస్తున్న దమనకాండకు నిరసనగా 16వ తేదీ నుంచి నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు."

అరెస్టులు

గుంటూరు కెమిస్ట్సు, డ్రగ్ అసోసియేషన్ ఆధ్వర్యాన మొన్న బంద్, ఊరేగింపు సందర్భంగా నాన్ పెండింగు వద్ద అధ్యక్షులు శ్రీ డి. ఆర్. సి. విజయ, కార్యదర్శి శ్రీ పి. వి. రాజు, సభ్యులు శ్రీ రంగయ్య గార్లను అరెస్టుచేశారని సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సుబ్బారావు తెలిపారు.

వారిని విడుదల చేయనిఎడల తాము నిరవధికంగా సమ్మె చేస్తామని ఆయన చెప్పారు.

సంతాపం

వీర కాకాని యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీ లక్కరాజు సూర్యనారాయణశర్మ, ప్రెసిడెంటు శ్రీ అక్కల పాండుశివరావు, సభ్యులు మాదల కాల్పులలో అమరులయిన కుటుంబాలకు తమ ప్రగాఢమైన సంతాపాన్ని తెలియపరిచారు.

మొన్న జరిగిన మూడు ప్రదర్శనలలో అసోసియేషన్ తరపున వంద మంది సభ్యులు, 50 మంది స్త్రీలు పాల్గొన్నట్టుగా కన్వీనరు శ్రీ డి. పట్టాభిరాజు తెలియచేశారు.

టీచర్ల సమ్మె

గుంటూరు, ఫిబ్రవరి 18— ఆంధ్ర టీచర్స్ యూనియన్ కమిటీ పిలుపు మేరకు ఈ నెల రెండవ తేదీ నుంచి జిల్లాలోని అన్ని తరగతుల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతరుల సమ్మె జరుగుతున్నది. సమ్మె దాదాపు విజయవంతంగా సాగుతున్నట్టు వార్తలు అందుతున్నాయి.

ప్రధాని పైఖరిపై ఎలూరు న్యాయవాది విమర్శ

ఏలూరు, ఫిబ్రవరి 18— ఆంధ్రలో సాగుతున్న ప్రజాఉద్యమాన్ని ప్రధాని శ్రీమతి గాంధి శాంతి భద్రతల సమస్యగా పరిగణించడం శోచనీయమని వడ్డణన్యాయవాది శ్రీ పెమ్మరాజు సుబ్బారావు, శ్రీ ఎం. దేవేంద్రరావు ఒక ప్రకటనలో విమర్శించారు. తక్షణం రాష్ట్ర విభజనకు అంగీకరించకుంటే, పరిస్థితి నాయకుల చేజారిపోయే ప్రమాదముందని వారు హెచ్చరించారు.

వదనీ విరమణ అనంతరం కూడా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆకాశవాణిద్వారా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడాన్ని వారు విమర్శించారు.

నేతాజీ సుభాస్ కంచువిగ్రహ కమిటీ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 18— ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతు నివ్వవలసిందిగా స్థానిక నేతాజీ సుభాస్ కంచువిగ్రహ కమిటీ కార్యదర్శి శ్రీ ఎం. వెంకటేశ్వరరావు విజ్ఞప్తిచేశారు. ఆంధ్రులు సాగిస్తున్న ఈ అహింసాయుత ఉద్యమం రాష్ట్రం నలుమూలలా పాకిందని ఆయన అన్నారు.

ఢిల్లీలో వున్న ఆంధ్రులు ముఖ్యంగా ఈ ఉద్యమాన్ని సమర్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు 19న అక్కడ జరిగే ప్రదర్శనలో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రత్యేక ఆంధ్రను ప్రకటించకుంటే తీవ్ర పరిణామాలు

రాష్ట్ర యువజన సంస్థా కాంగ్రెసు అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 18— రాష్ట్ర యువజన సంస్థా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎ. వి. కృష్ణారావు ఈ కింది విధంగా తెలియచేశారు:

"ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ప్రజాస్వామ్యంలో నమ్మకంవుంటే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని వెంటనే ప్రకటించాలి. లేకుంటే ఆమె పార్టికి "ఆంధ్రలో" పుట్టగతులుండవు.

ఇక్కడ జరుగుతున్న ఉద్యమాన్ని ప్రధాని కించేస్తు కూడా అర్థంచేసుకొనకుండా నిరంకుశంగా వ్యవహరించడం విచారకరం.

ప్రధాని ఎన్ని కుయుక్తులు పన్నినా, ఆంధ్రులు మోసపోరు. అధికార కాంగ్రెసు నాయకులతో ఢిల్లీలో మంతనాలు జరపడం ఆంధ్రోద్యమకారులకు అందోళనగావున్నది.

ఆంధ్ర మాజీ మంత్రుల వ్యవహారం అనుమానస్పదంగా వుంది. ప్రధాని పన్నుగడకు వీరు లొంగిపోవచ్చు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇప్పటికైనా తమ పైఖరిని మార్చుకొని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని వెంటనే ప్రకటించాలి.

ప్రత్యేక ఆంధ్రను ప్రకటించకపోతే కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొనక తప్పదు"

విజయవాడలో సమైక్యవాదుల ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 17— పాతబస్తీకొని సమైక్యవాదులు నిన్న ఉదయం తొమ్మిది గంటలకు లెనిన్ భవనం నుంచి ఊరేగింపు ప్రారంభించి సామారంగపేట్ ద్వారా కొత్తగున్న, వేణుగోపాల్ చౌక్ మీదుగా మెయిన్ రోడ్డుకు చేరుకున్నారు. అనంతరం వారు మరల లెనిన్ భవనానికి వెళ్ళడంతో ఊరేగింపు ముగినింది.

ఊరేగింపులో పాల్గొన్న కార్యకర్తలు రాష్ట్రం సమైక్యతతో మేవలితే కలిగే ప్రయోజనాలను వివరించే కరపత్రాలను చిన్న పుస్తకాలను వంచిపెట్టారు.

అనుదినం సమైక్యతావాదులు పేటలకు వెళ్ళి రాష్ట్ర సమైక్యతను కాపాడేందుకు చర్యలు గైకొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాలలో సమైక్యతా సభలు

నరసరావుపేట, ఫిబ్రవరి 18— ఆంధ్రప్రదేశ్ సమైక్యతమకోరుతూ నరసరావుపేట తాలూకా సంతిగుడిపాడు గ్రామంలో 12వ తేదీన బహిరంగసభ జరిగినది. శ్రీ బోపూరి బ్రహ్మానందం అధ్యక్షతవహించారు.

కాసర సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ఆంధ్రప్రదేశ్ సమైక్యత ఆవశ్యకత వివరించారు. పేర్నాటి బాదుల దౌర్జన్యాలను ప్రతిఘటించవలసినవి చెప్పారు.

షేక్ సైదా, స్థానిక నాయకులు శ్రీ వలబోతు వెంకయ్య తదితరులు పేర్నాటి ఉద్యమంవలన సామాన్యుల స్థితి అధ్వాన్నంగా తయారైనదని దౌర్జన్యాలను ఎదుర్కొనాలని కోరారు.

సభకు నాలుగు వేలమంది హాజరయారు.

13వ తేదీరాత్రి కర్లకుండ గ్రామంలో జరిగిన బహిరంగసభలో శ్రీ నాగిరెడ్డి ప్రసంగించారు.

నరసాపురంలో పౌర జీవనం స్తంభన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, ఫిబ్రవరి 18— ప్రత్యేక ఆంధ్రను కోరుతూ నిన్న మొగల్తూరు పంచాయతీ ఆఫీసు నిప్పంటించి, విలేజ్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు సామూహిక నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యమ సందర్భంగా రవాణా సౌకర్యాలు విచ్ఛిన్నం కావడంతో జీవితావసర వస్తువుల ధరపరుగులు తారామండలాన్నంటి సామాన్య మానవుని మనుగడ దుర్భరమైనది.

మార్కెట్టులో కిరసనాయిలు దొరకడం లేదు.

పేద, మధ్య తరగతి ప్రజలు పరిస్థితి ఎప్పటికి చక్కబడుతుందో అని ఆవేదన చెందుతున్నారు.

బస్సులు, నూనెల ధరలు ఈ వారంలో రెట్టింపుగా పెరిగాయి.

బస్సులు, రైళ్ళు రాకపోకలు నిలచిపోయిన కారణాన ప్రయాణీకులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు.

జంటనగరాల ఆంధ్ర కేంద్ర కార్యాచరణసంఘం ఆధ్వర్యాన అసెంబ్లీ ఎదుట గన్‌పార్కులో రిలే నిరాహారదీక్షలలో పాల్గొన్న మహిళా విభాగం సభ్యురాండ్రు

నెల్లూరులోని పోలీసు స్టేషన్ల వద్ద పికెటింగ్

ఆంధ్ర సంఘర్ష సమితి ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 18— నెల్లూరు రూరల్ పోలీసుస్టేషన్ వద్ద గత 15 వ తేదీన పికెటింగ్ జరిపినందుకు ఆంధ్ర సంఘర్ష సమితికి చెందిన 15 మందిని పోలీసులు అరెస్టుచేశారు. 16 వ తేదీన శ్రీ పి. వెంకటసుబ్బయ్య నాయకత్వాన కాలూకా ఆఫీసు వద్ద 10 మంది. పోలీసు స్టేషన్‌వద్ద 15 మంది పికెటింగ్ జరపగా పోలీసులు అరెస్టు చేశారు.

నిన్న డాకర్ సి హెచ్, వరదయ్య నాయకత్వాన కోవూరు పోలీసు స్టేషన్‌వద్ద పికెటింగ్ జరిపినందుకు 11 మందిని, బుచ్చిరెడ్డిపాలెం పోలీసు స్టేషన్‌వద్ద పికెటింగ్ జరిపినందుకు 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు ఆంధ్ర ఉద్యమంలో చేరవలసిందని వారు పోలీసులను కోరుతూ పికెటింగ్ జరిపారు. నెల్లూరు పోలీసు సూపరింటెండెంట్ బంగావద్దకు వెళ్ళి ఆయనను ఫోన్ చేసినందుకు 11 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టు చేసిన వారందరికి జుడీషియల్ కస్టడ్లాన్ మేజిస్ట్రేట్ వారంరోజులపాటు జైలుశిక్ష విధించారు.

స్థానిక నేతాజీ యువజన పరిషత్తు నాయకత్వాన గత 16 వ తేదీన రైల్వే పోలీసు స్టేషన్‌వద్ద శ్రీ ఎం. సుబ్బారావు నాయకత్వాన తొమ్మిదిమంది పికెటింగ్ జరిపారు. వారిని పోలీసులు అరెస్టుచేశారు. వారికి మేజిస్ట్రేట్ అయిదురోజులు జైలుశిక్ష విధించారు.

కొగడాల ప్రదర్శన

ముక్తిపాహిని నాయకత్వాన మొన్న రాత్రి పట్టణంలోని ముఖ్యవీధులలో కొగడాల ఊరేగింపు జరిగింది.

గాంధిస్థూపంవద్ద శ్రీ పిర్తిసాయిబాబా మహిళా సమాజంవారు నిన్న రిలే నిరాహారదీక్ష జరిపారు. కన్వీనర్ ఎస్. శ్యామలాదేవి, కార్యదర్శిని వి. సుందరమ్మ, సంయుక్త కార్యదర్శిని సి. దనలక్ష్మి, శ్రీమతులు ఏ హెచ్. రుక్మిణమ్మ, ఎస్. వేదవతి, ఎస్. లక్ష్మి కొరద, జి. వేదవతి, ఎస్. కొరదాదేవి, సి. హైమావతి, డి. పద్మజ, డి. భారతి, మొదలైనవారు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

కొండాయపాలెంవద్ద శ్రీపి. వి. నరసింహారావు నగర్ పేరును నేతాజీ నగర్‌గా నేతాజీ విద్యార్థి యువజన పరిషత్తు మార్చినట్టు తెలుస్తున్నది.

గందవరం

కోవూరు తాలూకా గందవరం గ్రామం వద్ద నేతాజీ విద్యార్థి, యువజన పరిషత్తు శాఖ ఏర్పాటుచేశారు.

ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (కన్వీనర్), శ్రీ పి. హనుమంతరెడ్డి (అధ్యక్షుడు), శ్రీ సి హెచ్. మధుకరరెడ్డి (ఉపాధ్యక్షుడు), శ్రీ పి. వి రామచరెడ్డి (కార్యదర్శి), శ్రీ జి. సుబ్బారెడ్డి, శ్రీ కె. సుబ్బారెడ్డి (సంయుక్త కార్యదర్శులు).

పోలీసు బందోబస్తు, వివక్షణా రహితంగా అరెస్టులు చేయడాన్ని ఆ కార్యవర్గం ఖండించింది.

గందవరంవద్ద పబ్లిక్ పోస్టాఫీసుపై దాడి చేసిన సందర్భంగా అరెస్టుచేసిన కోవూరు పన్నుక్లాను మేజిస్ట్రేట్ జామీనుపై విడుదల చేశారు.

ఎన్. జి. ఓ. లకు రెండు లక్షల బహుమతి

పూళ్ళ సర్పంచ్, ఏలూరు శ్రీ రమామహాల్ యజమానుల కృషి

ఏలూరు, ఫిబ్రవరి 18— వివిధ శాఖలలో పనిచేస్తున్న ఎన్. జి. ఓ. ల సహాయార్థం పూళ్ళ గ్రామ సర్పంచ్ శ్రీ వి. కృష్ణమూర్తి, ఏలూరు శ్రీ రమామహాల్ సినిమా యజమానులు ఇప్పటివరకు రెండు లక్షల రూపాయలు బహుమతి అందచేశారు.

క్లిష్ట పరిస్థితులలో తమకు సహాయపడినందుకు ఎన్. జి. ఓ. లు కృతజ్ఞతలు తెలిపారు. ఇతరులుకూడా ఈవిధంగా ముందుకువచ్చి సహాయంచేసి ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఉయ్యూరులో దౌర్జన్య చర్యలు

తమకు సంబంధంలేదని కార్యాచరణ సమితి ప్రకటన

ఉయ్యూరు, ఫిబ్రవరి 18— కృష్ణా జిల్లా ఉయ్యూరు సమితి బస్సు కార్యాచరణ సమితి వారు ఈ కింది విధంగా ప్రకటించారు:

"ఉయ్యూరు ప్రాంతంలో ఆంధ్రోద్యమం ప్రశాంతంగా గత మూడు నెలల నుంచి సాగుతూ రోజులనుంచి జరుగుతున్నది. అన్ని వర్గాల ప్రజలు, సంస్థలు ఈ ఉద్యమానికి సహాయ సహకారాలు నందిస్తున్నారు. ఇప్పటివరకు దౌర్జన్యరహితంగా జరుగుతున్న ఈ మహోద్యమాన్ని అనవరాగా తీసికొని ఇప్పుడు కరకకుటు కొన్ని మహాగ్రవాలను సృష్టించి ఉద్యమ ఎవిత్రతకు భంగం కల్పించడానికి సిద్ధపడుతున్నట్టు తెలుస్తున్నది."

ఉయ్యూరులో భూమితనఖా బ్యాంకివారి జీపును, సుగుడు ఫ్యాక్టరీవారి జీపును తగలబెట్టడం అందులో భాగంగానే భావించవలసి వస్తుంది.

ఈ పరిస్థితులలో ఉద్యమాన్ని బలపరిచే వారందరు ఇటువంటి దుండగుల చర్యలను ఖండిస్తూ, ఉద్యమాన్ని శాంతియుతంగా సక్రమపథంలోనికి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాం."

నిరాహారదీక్షలు

ఉయ్యూరు, ఫిబ్రవరి 18— బస్సుకార్యాచరణ సమితి ఆధ్వర్యాన, ఐదవ తేదీన ఉయ్యూరులో సామూహిక నిరాహారదీక్షలు విరివిగా కొనసాగాయి. సమితి కార్యదర్శులు శ్రీ శివరావునన్నె, శ్రీ గొల్లపూడి వెంకటేశ్వరరావు, యువ కార్యకర్తలు శ్రీ వెంకట్రామయ్య నాయకత్వం వహించారు.

లేదరు కాలనీ మహిళలు, గిండిగుంట, కడవకొలు, గిరికపర్రు, పేడూరు, ఎమిడి ముక్కల, వీరంకిలాకునుంచి వచ్చిన వందవాది మహిళలు ఉయ్యూరులో సామూహిక నిరాహారదీక్షలందు పాల్గొన్నారు. అనేక మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీ నర్రా వెంకటరత్నం నాయకత్వాన ఇందులో చురుకుగా పాల్గొన్నారు.

సినిమా ప్రదర్శన

ఉయ్యూరు, ఫిబ్రవరి 18— ఆంధ్ర ప్రజాపరిషత్తు "యువ" విభాగం, "ఆంధ్రసేన" కలసి ఉయ్యూరు రిలే నిరాహారదీక్ష శిబిరం సహాయార్థం మాధవీ అర్టు ప్రొడక్షన్సు వారి "బందిపోటు దొంగలు" సినిమా నాలిక సాయిమహల్ థియేటర్‌లో ప్రదర్శించారు.

ఈప్రదర్శనకు రు 1,950లు వసూలయినాయి. థియేటర్ ఉచితంగా ఇచ్చిన శ్రీరామి నేని ఏకాంబరం (బాబు)కు ఫిలిమ్స్ ప్రదర్శనకు ఉచితంగా ఇచ్చిన లక్ష్మీఫిల్మ్స్ శ్రీ బలసాని ఉమామహేశ్వరరావు (బిటి అబ్బాయి)కి ఈ సంస్థలవారు కృతజ్ఞతాభివందనలను తెలిపారు.

హనుమంతపురం గ్రామస్థుల విరాళం

ఉయ్యూరు, ఫిబ్రవరి 18— హనుమంతపురం గ్రామ కార్యాచరణ సమితి ప్రజా పరిషత్తు యువక విభాగం కార్యకర్తలు పంచాయతీ సర్పంచ్ శ్రీ వెంకటేశ్వరరావు నాయకత్వాన గ్రామంలో ఎన్. జి. ఓ. ల సహాయార్థం బహిరంగసభలో గ్రామం తరపున వెయ్యి రూపాయలను విరాళంగా అందించారు.

కంకిపాడు పోలీసుస్టేషన్‌పై జైఆంధ్ర పతాక

విజయవాడ, ఫిబ్రవరి 18— విజయవాడకు 10 కిళ్ళు దూరంలోగల కంకిపాడు పోలీసుస్టేషన్‌పై మొన్న పెనమలూరు గ్రామానికి చెందిన కాకాని బ్రిగేడ్ జైఆంధ్ర పతాకాన్ని ఎగురవేశారు.

ఆ సందర్భంలో అక్కడ పికెటింగ్ కూడా జరుగగా శ్రీయుతులు కె. వెంకటేశ్వరరావు, జి. కోటేశ్వరరావు, కె ఆర్. కె. ప్రసాద్, సి హెచ్. కె. మూర్తిగార్లతో సహా 30 మందిని అరెస్టుచేశారు.

వెయ్యిమంది సామూహిక నిరాహారదీక్ష

బందరు, ఫిబ్రవరి18— మొన్న ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన షామియానాలో వేయిమంది స్త్రీ, పురుషులు, భజనలుచేస్తూ సామూహిక నిరాహారదీక్ష జరిపారు.

చీలిక తెచ్చే ఎత్తుగడల ఖండన

భవిష్యత్తులో ప్రభుత్వాన్ని గురించి ప్రశ్నలు లేవదీస్తూ సమైక్యతావాదులు వేస్తున్న చీలిక కొవిలచ్చే ఎత్తుగడలను ఖండిస్తూ వారైన సమయంలో ఈ సమస్యలన్నీ పరిష్కారం కాగలవని పేర్కొంటూ శ్రీ ఎం. శేషగిరిరావు, శ్రీమతి అన్నపూర్ణాదేవి ఒక ప్రకటన చేశారు.

విజయవాడలో నిరాహారదీక్షలు

విజయవాడ, ఫిబ్రవరి 18— స్థానిక దుర్గాపురం సెంటరులో శ్రీ యు తు లు పొట్లూరి కృష్ణారావు, బొప్పన రాఘవేంద్రరావు, కంచరపల్లి కన్నయ్య, బొప్పన సుబ్బారావు, పొట్లూరి సీతారామయ్య ఉమ్మడ్డ వ్యాపారావు తోట బాబూరావు, శ్రీమతులు వడ్డ మూడి విజయలక్ష్మి, తోట సీతారావమ్మ తోట మల్లేశ్వరి (విజయసేన) ఆధ్వర్యాన రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నవి.

నిన్న రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నవారు సీతామహాలక్ష్మి, జి. దుర్గాభవాని, పి. సరోజ, పి. యశోద, డి రాజ్యలక్ష్మి, జి. పద్మిణిల్లి, జి. చిన్నమ్మ, కె దుర్గ, కె. గమాదేవి, టి. దుర్గ, పి. శ్యామలాదేవి

నేడు రిలేనిరాహారదీక్షలో పాల్గొన్నవారు: బి విజయలక్ష్మి, పి. లక్ష్మి, పి. మల్లేశ్వరి, ఎన్. వెంకటరత్నం, డి. శివకుమారి, పి. శివకుమారి, పి. పద్మావతి.

పౌరసేన ఆధ్వర్యాన

విజయవాడ, ఫిబ్రవరి 18— పౌరసేన ఆధ్వర్యాన దుర్గాపురంలో నేడు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నవారు: పి. కృష్ణమూర్తి, బి రాఘవేంద్రరావు, పి. సత్యనారాయణ, ఎస్. వేణుగోపాల్, పి. ముత్తేశ్వరమ్మ, పి వీరరాఘవమ్మ, ఎం. రాధాకృష్ణవేణి

అజిత్‌నగర్‌లో జైఆంధ్ర పతాకావిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 18— విజయవాడ అజిత్‌నగర్ అశోక్‌నగర్‌లో యువజన కార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన విజయవాడ సిటీ యువజన కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పి. ఎల్. నారాయణ, ఆంధ్ర పతాకాన్ని ఎగురవేశారు.

తిన్నాయువజన కార్యాచరణకమిటీ అధ్యక్షకార్యదర్శులు శ్రీయుతులు బాబూరావు, అయితంశెట్టి భాస్కరరావుల ఆధ్వర్యాన బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో విజయవాడ సిటీ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. ఎల్. నారాయణ, ఆంధ్ర పతాకాన్ని ఎగురవేశారు. కంచికచర్ల సంయుక్తకార్యదర్శి కుందనపల్లి మృత్యుంజయ, బాక్ కార్యదర్శి ఎ. కె. అన్సారీ, మాజీకౌన్సిలర్ పితాపురం కృష్ణమూర్తి, అజిత్‌నగర్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీకుంచియ్య, కె నాగేంద్రరావు, శ్రీమతి సత్యకళ, ఇమారి దేవకి, న జీ వయ్యలాక్ కార్యకర్తలు అజిత్‌నగర్‌వాసులతోపాటు పాల్గొన్నారు ఊరేగింపులో అమితోత్సాహంతో "జైఆంధ్ర" ప్రత్యేక రాష్ట్రాన్ని నాదించితీరుతాం, "కాకాని జోహార్" అనే నినాదాలు చేస్తూ అజిత్‌నగర్ వీధులగుండా ఊరేగింపు జరిగింది.

ప్రభుత్వ ఆసుపత్రి నాల్గవ తరగతి సిబ్బందికి బియ్యం

విజయవాడ ఫిబ్రవరి 18— జమ్మూర్‌లో నగర్‌లో వి. మొబైల్ టెక్నిషియన్ అసోసియేషన్ సమ్మె చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నాల్గవ తరగతి సిబ్బందికి ఎదిఐసాల బియ్యాన్ని సంపిణీ చేసినట్లు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ రామచేంద్రరావు ఒక ప్రకటనలో తెలియచేశారు.

విజయవాడ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించబడే ఉచిత వైద్యశాలకు 1116రూపాయలు ఖరీదుగల మందులు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు ఉప్పులపాటి వెంకటరత్నంను అందచేశామని తెలియచేశారు.

ఉచిత వైద్యశాలకు రు. 436 ల విరాళాలు

విజయవాడ, ఫిబ్రవరి 18— విజయవాడలో పి.డబ్ల్యు.డి. గ్రౌండ్స్ వద్ద ఫిబ్రవరి 10 వ తేదీన జరిగిన సామూహిక నిరాహారదీక్షల సందర్భంగా జైఆంధ్ర కెంబాలవద్ద ఆంధ్రవైద్య విద్యార్థుల సంఘానిక

"పంటల విక్రయంలో విఘాతాలు కల్పించవద్దు"

గుంటూరులో శ్రీ జాగర్లమూడి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 18 — జై ఆంధ్ర సేన కార్యాలయాన్ని ఇక్కడి అరండల్‌పేటలో ఎనిమిదవ లైనులో ఎం. పి. శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రారంభిస్తూ రైతులు తమ పిందెలను అమ్ముకోడానికి ఎటువంటి విఘాతాలు కలిగించ వద్దని విజ్ఞప్తిచేశారు.

ఎం. ఎల్. ఎ. శ్రీ విశ్వంకరరావు వెంకటరత్నం పస్పైక్యంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు.

శ్రీ ఎం. ఎస్. చింతలపాటి, శ్రీ విజయమూరి రామచారికూడా సభలో ప్రసంగించారు.

"ఈ పరిస్థితులలో కార్మికులు డ్యూటీలకు హాజరుకాలేరు"

అధికారులకు రైల్వే ఉద్యోగుల స్పష్టీకరణ

విజయవాడ, ఫిబ్రవరి 18 — రైల్వే కార్మిక సంఘాల ఐక్యసమితి నిన్న ఇక్కడి శ్రీ ఎన్. ఎల్. ఎన్. శాస్త్రి అధ్యక్షతన సమావేశమై ఈ కింది తీర్మానాలను ఆమోదించింది.

"రైల్వే ఉద్యోగులకు అన్ని రకాలుగా రక్షణ కల్పించడం జరిగిందని, వారు డ్యూటీలకు హాజరు కావచ్చునని రైల్వే అధికారులు ప్రకటించడం గర్హనీయం. దురదృష్టవశాత్తు పరిస్థితి చాలా విషమంగా వున్నది. మొత్తం రైల్వేకాలనీ ఒకమిలిటరీ కంటోన్‌మెంటువలె కనిపిస్తున్నది. తాము ఇళ్ళలోనుంచి బయటకు రాలేమో అన్న భయం సందేహాలను సృష్టిస్తున్నది. రైల్వే ఉద్యోగులు బయటకు వెళ్ళినప్పుడు జనం మధ్యలో కూడా ఆందోళనకారులు వారిని గుర్తుపడుతున్నారు. వందలు, వేలసంఖ్యలో ఎటిరోజా రైల్వేకాలనీలో యువకులు, వృద్ధులు అయిన పికెటర్లను అరెస్టుచేసి తీసుకువెడుతున్నారు. ఇందువల్ల కాలనీలో మరింత భయోత్పాతం కలిగిస్తున్నది.

తిరిగి వారిని విడుదల చేసిన తరువాత వారు కాలనీలో తిరుగుతూ, డ్యూటీలో వున్న ఉద్యోగులను వెళ్ళిస్తూ వినాదాలు చేస్తున్నారు. రేడియో ద్వారా, పత్రికల ద్వారా తిరిగివెళ్ళి మీవారింటెంటు చేస్తున్న తప్పుడు ప్రకటనవల్లనే ఈ పరిస్థితులు వచ్చాయి.

"ఇళ్ళలో వున్న తమ కుటుంబాలకు, తమకు భద్రతలేని పరిస్థితులలో వారు డ్యూటీలకు హాజరుకాలేకపోతున్నారు. పైవివరించిన పరిస్థితుల దృష్ట్యా రైల్వే అధికారులు తమ ప్రచారాన్ని మానుకొని నిజమైనదేదో తెలుసుకోవడం మంచిది. తమకు పూర్తి భద్రత వున్నదన్న ఆత్మ విశ్వాసం ఏర్పడితే వారు డ్యూటీలకు హాజరుకాగలరని, భారిని బలవంతంచేసి విషమ పరిస్థితులు కల్పించవద్దనియు విజ్ఞప్తి చేయడం జరిగింది.

కార్మికులు డ్యూటీలకు హాజరుకాలేని పరిస్థితిలో వున్నారు. కనుక వారు డ్యూటీలో వున్నట్టే భావించి అందరికీ యథావిధిగా జీతాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది."

ఐక్యసమితి కార్యవర్గం: అధ్యక్షుడు: శ్రీ కె. ఎస్. ఎన్. మూర్తి. కార్యదర్శి: శ్రీ ఎన్. ఎల్. ఎన్. శాస్త్రి. సహాయ కార్యదర్శి: శ్రీ టి. హనుమయ్య. కోశాధికారి: శ్రీ ఎం వి. సుబ్బయ్య.

గవర్నరుకు నలుగురు లెజిస్లేటర్ల విజ్ఞప్తి

పేద, వెనుకబడిన వర్గాలకు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — ప్రత్యేకాంధ్రోద్యమం మూలంగా ఇబ్బందులు పాలయిన పేద, బలహీనవర్గాలకు సహాయక చర్యలు చేపట్టేందుకు తక్షణం చర్య తీసుకోవాలని శ్రీకాకుళంజిల్లాకు చెందిన నలుగురు లెజిస్లేటర్లు రాష్ట్ర గవర్నరుకు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో కోరారు.

వారు శ్రీయుతులు ఎస్. లోకనాథం, కె. ఎ. ఎస్. భక్త, జె ముత్యాలు, ఎస్. పాణిబాలమ్మ. ఉద్యమం మూలంగా కొంచెం మందిగల వర్గాలాభం పొందగా, పెద్దసంఖ్యలో సామాన్య ప్రజానీకం ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని వారు పేర్కొన్నారు.

ఎన్. జి. ఓ ల పక్షమూలంగా కరవు సహాయక పనులు స్థంభించిపోయాయని, వంశధార ప్రాజెక్టు పనులకుకూడా దెబ్బ తగిలిందని వారు పేర్కొన్నారు.

ఉద్యమంవల్ల నష్టపోయిన వర్గాలలో మత్స్యకారులు, చేనేత పనివారు, హరిజనులు, గిరిజనులు వున్నారని వారు తెలిపారు.

కనుక తక్షణం పేద, బలహీనవర్గాలకు సహాయక చర్యలు తక్షణంచేపట్టాలని వారు గవర్నరును కోరారు.

శ్రీకాకుళం జిల్లాలో ప్రేలుడు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 —

కడచిన వారం శ్రీకాకుళం జిల్లా పోంపేట పోలీసు స్టేషన్ సమీపంలో ప్రేలుడు సంఘటనలో ఒక అనుమానితుడిని పోలీసులు కడచిన గుడువారంనాడు కస్టడీలోకి తీసుకున్నట్టు కూడా ఆయన వెల్లడించారు.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor:
Narla Venkateswara Rao

"దీర్ఘమైన పోరాటానికి సమాయత్తం"

రాష్ట్ర సంస్థాకాంగ్రెసు అధ్యక్షుని సూచన

విజయవాడ, ఫిబ్రవరి 18 — రాష్ట్ర సంస్థా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. పి. ఆర్. వి. నరసింహారావు ఈ కిందివిధంగా తెలియచేశారు

"అధికార కాంగ్రెస్‌కు రాజీనామా చేశామంటూ, పార్టీ తరఫున నే పేరుతో ఆంధ్రుల అభిప్రాయాలకు భిన్నంగా మాజీ మంత్రులు వ్యవహరిస్తున్నారు. ఇది చాలా తీవ్రమైనవిషయం. ఆంధ్రదేశంలో ఉద్యమం నడిపేవారిలో విద్యార్థులు, యువకులు, మహిళలు, ఎన్. జి. ఓ. లు, మేధావులు వున్నారు. వారందరు అహోరాత్రులు శ్రమిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రావతరణ వారి అంతిమ ధ్యేయం.

ఉత్తరాది సి. ఆర్. పి. తో, సైనికులతో ఆంధ్రప్రజలను నిర్గక్షిణ్యంగా కాల్చిస్తున్న కొత్త కాంగ్రెస్ కేంద్రప్రభుత్వం ప్రత్యేక ఆంధ్ర ప్రకటించడంలో ఇంకా జాప్యం చేసినట్లయితే తీవ్రపరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఇంతప్రాణనష్టానికి, ప్రభుత్వం ఆస్తుల నష్టానికి ప్రధాని మాత్రమే బాధ్యులు. ఆమె నియంతవలె ప్రవర్తిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తుత ఆంధ్రోద్యమాన్ని ఎలాగైనాసరే — చివరకు సైనిక శక్తి ద్వారా అయినాసరే అణచివేసి తమ, తన చెప్పుచేతలలోనుండే సహచరుల నాయకత్వాన్ని స్థిరపరచుకోవడం కోసం యత్నిస్తున్నారు. కనుక, ఈ దృష్ట్యా ఆంధ్ర ప్రజల దీర్ఘ కాలికపోరాటానికి సమాయత్తం కావలసివున్నది."

నిజయవాడలో 'జై ఆంధ్ర' పతాకాల ఆవిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 18 — మొన్న స్థానిక ఫ్రెండ్సు అసోసియేషన్ ఆధ్వర్యాన ఎం. ఎల్. ఎ. శ్రీ అక్కినేని భాస్కరరావు ఇక్కడి ఊర్వశి థియేటర్‌కు ఎదురుగా ఆంధ్ర కేసరి ప్రకాశం చౌక్‌లో 'జై ఆంధ్ర' పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీయుతులు రాపూరి మస్తాన్ రావు, శివపురపు కోటేశ్వరరావు, మల్లెల శ్రీరామమూర్తి, నూతలపాటి రంగారావు, ఆర్. ఎస్. మూర్తి ఉపన్యసిస్తూ ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సిద్ధించేంతవరకు ఉద్యమాన్ని శాంతియుతంగా, తీవ్రతరం చేయవలసినదిగా కోరారు.

శ్రీ పోలిమెట్ల వెంకటరత్నం వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసింది.

హిందూ హైస్కూలు, ఎస్. వి. ఎస్. ఆర్. గర్ల్స్ హైస్కూలు ఉపాధ్యాయులు విద్యార్థి, విద్యార్థినులు శ్రీ సుబ్బారావు వాయుకత్వాన ఊరేగింపుగా గవర్నమెంటు ఆసుపత్రి రోడ్డువెంట కొత్తపేట శ్రీనివాస మహల్ వరకు వెళ్ళి తిరిగి ఇందిరారోడ్డు, బీచ్‌రోడ్డు మీదుగా ఊరేగింపు జరిపారు.

కందుకూరులో ఉచిత వైద్యశాల

పట్టణ కార్యాచరణ సంఘం కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, ఫిబ్రవరి 18 — కందుకూరు పట్టణ సంయుక్త కార్యాచరణ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల తొమ్మిదవ తేదీ నుంచి పట్టణంలోని మెట్టవీధి వారి పత్రంలో ఉచిత వైద్యశాల నిర్వహిస్తున్నారు. స్థానిక డాక్టర్లు వైద్య విద్యార్థులు ప్రజలకు సేవ చేస్తున్నారు.

ప్రజలు సాంఘిక శింగారయోండలయన్స్ క్లబ్‌లు, మందుల షాపులు, డాక్టర్లు ఈ వైద్యశాలకు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

ఇప్పటివరకు 500 మంది రోగులకు వైద్యం చేయడం జరిగింది.

పట్టణ కార్యాచరణ సంఘం సభ్యులు డాక్టరు సి. వెంకటేశ్వరరావు వైద్యశాలపై ప్రత్యేక శ్రద్ధవహించి కృషిచేస్తున్నారు.

"షోడాల అమ్మకంపై నిషేధం తొలగింపు"

ఎం. ఎల్. ఎ. విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 18 — వేలాది మంది పేదల జీవనోపాధిని పోగొట్టి వారి పొట్టకొడుతున్న సోడాల అమ్మకంపై నిషేధం ఉత్తర్వును తొలగించవలసిందిగా శాసనసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు కృష్ణా జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రాంతంలోని సోడాలతో పరిచయంలేని ఉత్తరాది సి.ఆర్.పి.వారు ఈ సోడాలను "వాటర్‌బాంబ్స్"గా వాడకరణం చేశారని, వారి భయసందేహాలను తొలగించడానికి వాటిపై నిషేధం విధించారని, ఇది వాస్తవానికి విరుద్ధమని, పైగా ఇందువల్ల ఇటు లక్షలాది ప్రజలు అసంతృప్తి చెందడమేకాక, అటు వాటిని పట్టి అమ్ముకొని జీవితాన్ని గడుపుకొనే వేలాది మంది పేదలు పెక్కు అవస్థలకు లోనవుతున్నారని, వీరికి జీవన భృతిని కల్పించే ఈ సోడాల అమ్మకం మీద నిషేధాన్ని వెంటనే తొలగించవలెనని శ్రీ భాస్కరరావు విజ్ఞప్తి చేశారు.

"ఉద్యమ నాయకులు ప్రధానికి వ్యతిరేకులుకారు"

ఎమ్మిగనూరులో మాజీ మంత్రి శ్రీ డి. మునిస్వామి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 18 — కర్నూలు జిల్లాలోని కాలేజీలు, హైస్కూళ్ళతో సహా అన్ని విద్యాసంస్థలను ఈ నెల 28 వ తేదీ వరకు మూసివేయాలని జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. ఆర్. రావు ఉత్తర్వులు జారీ చేశారు.

టోక్యో గోష్ఠికి భారత దేశ ప్రతినిధులు

టోక్యోలో వచ్చేఏప్రిల్ తొమ్మిదవ తేదీ నుండి 28 వ తేదీ వరకు అంతర్జాతీయ సహకార పరపతి ప్రాతిపదికపై జరిగే ప్రాంతీయ గోష్ఠికి భారత దేశ ప్రతినిధులుగా శ్రీయుతులు జి. వి. చంద్రశేఖరరెడ్డి (ఆంధ్రప్రదేశ్ కేంద్ర టూమి తనఖాబ్యాంకి అధ్యక్షుడు) జి. వి. పటేల్ (మహారాష్ట్ర) ఎన్నికచేసినట్లు నేషనల్ కోపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంటు కర్నూలుజిల్లా కోపరేటివ్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ వెంగళరెడ్డి నిన్న ఇక్కడ విలేకరులకు తెలియచేశారు.

జపాన్‌లో వ్యవసాయ సహకార సంస్థల కేంద్ర యూనియన్ తో డ్వాటుతో ఆసియా సహకారాభివృద్ధికి సంబంధించిన ఇన్‌స్టిట్యూట్ ఈ గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. శ్రీ వెంగళరెడ్డి నిన్న ఢిల్లీ నుండి ఇక్కడికి తిరిగి వచ్చి విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలను తెలిపారు.

ఎమ్మిగనూరులో సభ

ఇక్కడికి సుమారు 42 మైళ్ళ దూరాన వున్న ఎమ్మిగనూరులో నిన్న జరిగిన బహిరంగసభలో రాష్ట్ర మాజీమంత్రి శ్రీ దామోదరం మునిస్వామి ప్రసంగిస్తూ షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యంవహిస్తున్న కాంగ్రెసు వాదులు కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి చేసిన విన్నపంలో ఆంధ్రోద్యమంవల్ల ప్రధానంగా నష్టపోయేది తాము ఒక్కరమేనని చెప్పారని, వారు చెప్పిన విషయాలు సరియైనవి కావని అన్నారు. కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని కలుసుకున్న వీరు ఆంధ్ర ప్రాంతంలో పర్యటించడంగాని వారు ఆంధ్రోద్యమకారులను కలుసుకోవడంకాని జరుగలేదని, వారికి దుర్బలవర్గాలు, మైనారిటీ వర్గాల తరపున మాట్లాడే హక్కులేదని శ్రీ మునిస్వామి స్పష్టం చేశారు. ఆంధ్రోద్యమం ప్రజల ఉద్యమమని ఆయన అన్నారు.

ఆంధ్రోద్యమ నాయకులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విధానాలకుగాని, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికిగాని వ్యతిరేకులు కారని మాజీ మంత్రి శ్రీ మునిస్వామి తెలియచేశారు.

ఇప్పుడు ప్రవేశపెట్టిన అన్ని సంస్కరణలను కొత్తగా ఏర్పాటయ్యే ఆంధ్ర రాష్ట్రంలో విధిగా అమలు పర్చడం జరుగుతుందన్నారు. సభకు మాజీ ఎం. పి. వై. గడిలింగనగౌడ్ అధ్యక్షత వహించారు.

సభలో శ్రీయుతులు ఎం. శేషన్న, పి. రహీంఖాన్ (శాసనసభ్యులు), ఉద్యోగుల జాయింట్ కౌన్సిల్ కన్వీనర్ శ్రీ కాకి విశ్వనాథం, ఎం. వి. సోమప్ప కూడా మాట్లాడారు.

రాష్ట్రంలో అరెస్టులు

ప్రభుత్వ ప్రతినిధి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — నిన్న రాత్రి మండ్రిలో పికెటింగ్ జరిపినందుకు 36 మందిని, హైదరాబాద్ నగరంలో రాకపోకలకు అడ్డుపడిన అడ్డురిని అరెస్టుచేసినట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు

శ్రీకాకుళంలో 17 మందిని, నెల్లూరు జిల్లాలో 45 మందిని పికెటింగ్‌చేసి నందుకు ఇటీవల అరెస్టుచేశారు. బాపుట నంపుటలో పేర్కొనబడుతున్న 24 మంది వింధితులను నేడు పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు

కొత్తవలసలో ఇటీవల గుడ్స్‌ట్రైన్‌కు అడ్డంగా ఇరువురు విద్యార్థులు రాళ్ళు పెట్టిన ఫలితంగా చివరిబోగీ పట్టాలు తప్పింది. శ్రీ కొత్త మురేష్‌బాబు అనే విద్యార్థిని అరెస్టు చేశారు. రెండవ విద్యార్థి తప్పించుకున్నాడు.

జనవరి 17 వ తేదీన గిద్దలూరు వద్ద గుడ్స్‌ట్రైన్ పట్టాలు తప్పడానికి కారకుడైన శ్రీ ఎస్. ఎస్. రామయ్య అనే వింధితుడిని నేడు పోలీసులు అరెస్టుచేశారు.

20లోగా రాష్ట్రవిభజన జరుపకపోతే ఆమరణ నిరాహారదీక్ష

తెనాలి సాహితీ సమితి కార్యదర్శి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — ఈ నెల 20 వ తేదీలోపల ప్రజల అభీష్టానుగుణంగా రాష్ట్ర విభజన జరపకపోతే తాను ప్రధాని ఇంటివద్ద ఆమరణ నిరాహారదీక్షకు పూనుకొనగలనని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని, తెనాలి సాహితీ సమితి కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. గోపాలకృష్ణ ఇక్కడినుంచి వారికి వ్రాసిన ఒక లేఖలో తెలియజేశారు.

రైలు ప్రమాదంలో 12 మంది మరణం

ఏథెన్స్ సమీపంలో దుర్ఘటన

ఏథెన్స్, ఫిబ్రవరి 18 — ఇక్కడకు 42 కిలోమీటర్ల దూరంలో పాట్రాస్‌నుంచి ఏథెన్సు వస్తున్న ప్యాసింజరు రైలు గత రాత్రి బోల్తాకొట్టిన పరిణామంగా 12 మంది మరణించారు. 25 మందికి గాయాలు తగిలాయి.

బోగీల క్రింద ఇరుక్కుని వున్న ప్రయాణీకులను రక్షించడానికి పోలీసులు, సైన్యం తీవ్రంగా పనిచేశాయి.

ప్రమాదానికి కారణాలు వెంటనే తెలియలేదని పోలీసులు పేర్కొన్నారు.

రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైద్రాబాద్
రిక్రూట్‌మెంట్

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైద్రాబాద్‌లోని క్లర్క్సు గ్రేడ్-II / కాయిన్-నోట్ ఎగ్జామినర్ గ్రేడ్-II యొక్క కామన్ కేడరుకు వెయిటింగ్ లిస్టులో ఎన్‌లిస్టుమెంటుకొరకు దరఖాస్తులు కోరుతూ 4-2-1973 తేదీన ప్రకటించబడిన ప్రకటనకు పాక్షికమైన మార్పు:

పై దానికి దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 24—3—1973 వరకు పొడిగించటమైనది. ఇతర నిబంధనలలో మార్పు లేదు.

మేనేజరు,
రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా,
6-1-56, సెక్రటేరియట్ రోడ్,
సైఫాబాద్, హైద్రాబాద్-500004.

నిర్యాణము

మా తల్లిగారు శ్రీమతి బోళ్ళ మంగాయమ్మగారు ది. 15-2-73 తేదీ రాత్రి స్వర్గస్థులైనారు. ది 26-2-73న పెద్దకర్మ పెదపట్ల అగ్రహారంలోని మా స్వగృహమందు జరుపబడును.

పెదపట్ల అగ్రహారం,
రాజోలు తాలూకా,
18—2—1973.

ఇట్లు,
బోళ్ళ రతన్‌కుమార్.

మేము పొగాకు పండించం గదా

మేము పొగాకు పండించటం లేదు. అయినా మా పొగాకు పరిశోధన, వికాస విభాగం అన్నిటికన్న పురాతనమైనది, బహుశః అన్నిటికన్న శ్రేష్ఠమైనది కూడాను. ఏడాదికి 18 లక్షల రూపాయలు ఖర్చు అవుతోంది దీని కోసం. ఎందువల్ల?

ఈనాడు పొగాకు సుమారు 5 లక్షల మందికి జీవనోపాధి కల్పిస్తోంది. విదేశీ మారకం సంపాదించి పెట్టటంలో ప్రముఖ స్థానం వహిస్తోంది. ఇది అనుక్షణంగా చేస్తున్న పరిశోధనా ఫలితం. దిగుబడిలోనూ, నాణ్యతలోనూ మెరుగు కన్పించాలి ఇంకా మున్ముందు. కనుకనే, ఈ రంగంలో పరిశోధన చెయ్యటం మా ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం. రైతుల కోసం మేము మంచి, శుద్ధమైన విత్తనాలను పంపిస్తాం. పీడలు తగిలే అవకాశం లేని వాటినీ, ఇంకా సరిక్రొత్త రకాల మొక్కల్నీ రైతుల కోసం పెంచి, అభివృద్ధి చేస్తాం. రసాయనిక ఎరువుల మిశ్రమపు సరియైన పాళ్ళని నిర్ణయిస్తాం. నీటినీ, మట్టినీ పరీక్ష చేస్తాం. స్పెషల్ ఎఫ్.సి.వి., "16/103" ఎగుమతి చేయబడుతున్న ఎంతో శ్రేష్ఠమైన ఆ రెండు రకాలూ మేము చేసిన పరిశోధనల ఫలితమే. పక్కనియా పొగాకునూ, ఫ్లూ క్యూరింగు పద్ధతినీ ప్రవేశ పెట్టింది మేమే.

మరి పొగాకుపై పరిశోధన దేనికి చేస్తున్నట్లు?

విజ్ఞానికి, నిరవధికంగా కొనసాగవలసిన అటువంటి పరిశోధన చేయటానికి ఎవరో ఒకరు అవసరం కదా!

ఐ.ఎల్.టి.డి
ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ILTD పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము.

U-IL-C-8 TL